సంపుటం 12 సంచిక 349

రిజిస్టర్ నం, H 45; స్థాపితము 1925

గోలకొండపత్రిక

14-12-1959 హైదరాబాదు సోమవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డిఎం.ఏ

4 పేజీలు
7 నయాపైసలు

101082

చైనా ఆరోపణంకు ఇండోనీషియా ఖండన

జకార్తా, డిసెం 13. ఇండోనీషియా గ్రామీణ ప్రాంతాలలో వ్యాపారం విరమించుకోవాలని ఆదేశించబడిన చైనా పౌరులపట్ల దారుణంగా వ్యవహరిస్తున్నట్లు చైనా చేసిన ఆరోపణలు, నిరసనను ఇండోనీషియా నేడు ఖండించినది. చైనా వ్యాపారులు పెట్టుబడిదారి తత్వంలో చాల అక్రమంగా ప్రవర్తిస్తున్నారని డిసెంబర్ 9న పీకింగ చైనా విదేశాంగ మంత్రికి ఇండోనీషియా విదేశాంగ మంత్రి డా॥ సుబాండ్రియో ఒక లేఖ వ్రాస్తూ పేర్కొన్నారు. చాలవలన ఇండోనీషియా ప్రజలకు, దేశానికి చాల నష్టం కల్గుతున్నదని అందు పేర్కొనబడింది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి రాజీనామా పరిశీలన వాయిదా

ప్రస్తుతానికి ముఖ్యమంత్రి, కాంగ్రెసు అధ్యక్షుడుగాకూడా వ్యవహరించాలని నిర్ణయం

మరింత అనుకూలైన వాతావరణంలో తరువాత యీసమస్యను యోచించ వచ్చునని సూచన

కొత్తవారిని చేర్చు కొంటూ అసెంబ్లీకాంగ్రెస్ పార్టీతీర్మానం

హైదరాబాద్, డిసెంబరు 13

కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీనీలం సంజీవరెడ్డి రాజీనామాను పరిశీలించి సూచన ముఖ్యమంత్రిని నిర్ణయించుకొనే ప్రయత్నంలో యీఉదయం సమావేశమైన శాసనసభ కాంగ్రెసు పార్టీ ఆకార్యక్రమాన్ని వాయిదావేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది. వెంటనే రాజీనామా ఇవ్వాల్సిన అవసరం ఏమీలేదు కాబట్టి పార్టీ నాయకుడు తన రాజీనామాను నిలిపిఉంచాలని కూడా కోరబడింది.

ఎస్.డి.పి.కి చెందిన 14 గురు ఎం.ఎల్.ఏలు ఇద్దరు ఎం.ఎల్.సీలు, మరో ముగ్గురు మాజీ కాంగ్రెసువాదుల్ని తిరిగి పార్టీలో చేర్చుకుంటూ కూడా అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నేడుతీర్మానించింది.

కాంగ్రెసు శాసనసభా పార్టీ యీ ఉదయం అసెంబ్లీ భవనంలోని కమిటీ గదిలో సమావేశమైంది.

శ్రీ గొట్టిముక్కల జగన్నాథరాజు కాం- మృతిపట్ల సంతాపం వెల్లడిస్తూ తీర్మానించబడింది.

ఈ సమావేశానికి రాష్ట్ర శాసనసభా కాంగ్రెస్ సభ్యులు 276లో 175మంది హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడగలరనిభావించబడుతూ వచ్చిన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కూడా హాజరయ్యారు.

సమావేశానికి ముఖ్యమంత్రి పార్టీ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిఅధ్యక్షతవహించారు. దేశపరిస్థితులదృష్ట్యా చైనా దురాక్రమణ వాతావరణం స్వతంత్రపార్టీ స్థాపనవద్దతుల మధ్య దేశసమైక్యత సమగ్రతదెబ్బతినకుండా అత్యవసరతను ప్రదర్శించాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి ఉద్బోధించినట్లు తెలుస్తున్నది. దేశంలో రెండుశక్తులు పనిచేస్తున్నాయి ఒకటి స్వతంత్రపార్టీ, రెండోది కమ్యూనిస్టుపార్టీ రెండోది విదేశీ పక్షంట్లుగా కూడా వ్యవహరిస్తున్న పార్టీ. అందువల్ల కాంగ్రెసువాదులు సమైక్యంగా నిలువబడి యీ శక్తుల్ని ఎదుర్కొని కాంగ్రెసు నిలబెట్టిన సామ్యవాద లక్ష్యంవైపు దేశాన్ని నడిపించాలి అని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారట.

కొత్తనాయకుని ఎన్నికవిషయంలో తొందరపడే అవసరమేమీలేదని ఆలస్యంతర్వాత పరిష్కారంచేసుకోవచ్చునని భావించబడింది.

ఏమైనా శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షపదవిని జనవరిలో స్వీకరిస్తారు. ఈసంగతి వెల్లడిస్తూ శ్రీ సంజీవరెడ్డి తాను కాంగ్రెసుఅధ్యక్షుడుగాఉంటూ ముఖ్యమంత్రి పదవినికూడా నిర్వహించడం అసాధ్యం మాత్రం కాదని పార్టీనాయకుని ఎన్నిక వ్యవహారంలో సభ్యులు ఐక్యతను ప్రదర్శించాలని పరస్పర సమాలోచనలద్వారా తరువాత మరింత అనువైన సమయంలో యీసమస్యను యోచించవచ్చునని పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి పార్టీని పాటించి కాంగ్రెసు శాసనసభా పార్టీ ఆయన తరువాత ముఖ్యమంత్రి కావాల్సిన వ్యక్తి నిర్ణయ కార్యక్రమాన్ని వాయిదా వేసూ తీర్మానించింది.

పార్టీలోకి కొత్త ప్రవేశాలు

శాసన సభా కాంగ్రెసు పార్టీలో నేడు కొత్తగా 19 మంది చేర్చుకోబడినారు. వీరంతా కూడా నేటి పార్టీ సమావేశానికి హాజరయ్యారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు-ఎం,పి- వీరి ప్రవేశాన్ని గురించి విలేఖరులతో ప్రసంగిస్తూ హర్షం ప్రకటించికాంగ్రెసు వాదులు వీరందరినీ తమ సోదరుల రీతినే ఆదరించి ఆహ్వానించాలని కోరారు. కాంగ్రెసు సామ్యవాదరీతి వ్యవస్థానిర్మాణానికి పూనుకుంటున్నప్పుడు సోషలిస్టు మిత్రుల మనస్సుల్లో మార్పురావడము వారు కాంగ్రెసును అభిమానించడం నిజంగా సబబైన విషయమని శ్రీ అల్లూరి అన్నారు. స్వతంత్ర పార్టీ అభివృద్ధి నిరోధకుల పార్టీగా ఉంది. కమ్యూనిస్టుపార్టీకి భారత దేశంలో శ్రద్ధాసక్తులు లేవు. ఈ వాతావరణంలో భారతదేశానికి సంబంధించి ప్రజల కోసము పనిచేసే ఏకైక పక్షము కాంగ్రెసే. కాబట్టి ప్రధానినెహ్రూనాయకత్వాన సామ్యవాద సరళిలో నడుస్తున్న కాంగ్రెసులో సోషలిస్టు శక్తులన్నీ చేరడము ముదావహం అని శ్రీ అల్లూరి పేర్కొన్నారు.

ఇండో - చైనా వివాదం

నెహ్రూ వైఖరికి మార్షల్ టిటో సమర్థన

జాగ్రెబ్, డిసెం 13

యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో నేడిక్కడ నగర కమ్యూనిస్టుపార్టీ ప్రత్యేక సమావేశంలోమాట్లాడుతూ ఇండో-చైనా సరిహద్దు వివాదంలో ప్రధాని నెహ్రూ వాస్తవికమైన వైఖరిని అవలంబించారన్నారు.

ఈ వైఖరిని చైనామిత్రులు చాల మంది గుర్తించారన్నారు. ఒకస్వతంత్ర దేశంపై ఏలా వర్తనని ఉపయోగించడం అవివేకం.

30 ఏండ్లక్రితం జాగ్రెబ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగానే టిటో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు.

సమితి ధర్మ కర్తృత్వ సంఘం

మూడేళ్ళకొరకు ఇండియా ఎన్నిక

న్యూయార్క్, డిసెం 13

ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘానికి సభ్యరాజ్యంగాఇండియా కొరకు భారతదేశం ఎన్నికైంది. ధర్మకర్తృత్వాధికార సంఘంలో ఏయే రాజ్యాలుండాలన్న అంశం పరిశీలించేందుకు ఏప్రిల్ లో సమావేశం జరపాలన్న రష్యాప్రతిపాదన త్రోసిపుచ్చబడింది.

పిఠాపురం గ్రామ సేవా సంఘం

పిఠాపురం, డిసెం 13

గ్రామాభివృద్ధికై పాటుపడే నిమిత్తం ఏర్పడిన గ్రామసేవా సంఘం యిటీవల రిజిస్టర్ చేయబడింది. దీనికి అధ్యక్షుడు శ్రీ వాడ్రేవు పారసారథి. ప్రధాన కార్యదర్శి శ్రీ వె. వి. భద్రం. 11 గురు కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలట

కొద్ది మంది హాజరైన తెలంగాణ కన్వెన్షన్‌లో అభ్యర్థన

హైదరాబాద్, డిసెం 13

నేడు ముగించబడిన తెలంగాణ కన్వెన్షన్ సందర్భంలో ప్రశాంతగిర్జి కోఠిలో ఒక సమావేశం జరిగింది. మాజీ డిప్యూటీ మేయర్ గులాం మహ్మద్‌ఖాన్ లోడీ అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ మనోహర్ సింగ్, మరి కొందరు ప్రసంగించారు. ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని విభజించేటప్పుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. నిన్న ప్రారంభమైన కన్వెన్షన్‌కు 35 గురు, నేటి బహిరంగసభకు 150 మంది హాజరైనారు. (ఎ. ఎన్. ఎస్.)

ప్రేలుడువల్ల భవనం కూలి ఐదుగురి మృతి

బేగంబజారులో దుస్సంఘటన: మరో 17 గురికి గాయాలు

హైద్రాబాద్, డిసెం 13

ఈ ఉదయం బేగంబజారులోని మండీ చౌరాస్తావద్ద ఒక పాత మూడంతస్తుల భవనం ఒకటి ప్రేలుడు ప్రమాదం ఫలితంగా కూలిపోయినందున యిద్దరు స్త్రీలతోసహా ఐదుగురు చనిపోయారు, మరో పదిహేడుగురు గాయపడినారు.

గాయపడిన వారిలో 11 మందికి ప్రమాదకరమయిన గాయాలే తగిలాయి. వారికి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారు. చనిపోయినవారిలో 2 సంవత్సరాల బాలిక కూడా ఉంది.

మొత్తం ఆభవనంలో 25మంది నివసిస్తున్నారని తెలుస్తున్నది.

ఆ భవనం కూలినప్పుడు క్రిందనే ఉండిపోయి చిక్కుకున్న వారిని వెలికి లాగడానికి ఈ మధ్యాహ్నం సహాయతా చర్యలు జరిగాయి.

ప్రేలుడు ప్రమాదాన్ని గూర్చి దర్యాప్తు సాగుతున్నది.

వివరాలు ఇలా ఉన్నాయి:

బేగంబజార్ లోఉన్న సర్దార్ మల్ ఇంట ప్రేలుడు ప్రమాదం జరిగింది. శబ్దం చాలా ఫర్లాంగుల దూరానికి కూడా వినవచ్చింది. ఆ ఇంట్లో 9 కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రేలుడువల్ల చనిపోయినది సర్దార్ మల్ మాత్రమేననీ మిగిలినవారు కూలిన ఇంటిక్రిందపడి ఊపిరాడక చనిపోయారనీ తెలుస్తున్నది. సర్దార్ మల్ మామూలుగా ఖాళీతూటాల్ని తెచ్చి వాటిలో తిరిగి మందుగుండునింపి అమ్ముతూ ఉండేవాడట. ఈ ప్రయత్నంలోనే తూటాలు ప్రేలి ఉంటాయని అనుకుంటున్నారు. కూలినఇంటి క్రిందకూడా తూటాలు కనిపించాయి.

చనిపోయినవారిపేర్లు ఇవి: గోకుల్ చంద్ 35, భార్య కౌసల్యాబాయి 30, సావిత్రిదేవి 22, సర్దార్ మల్ 35, చనిపోయిన బాలికపేరు తెలియరాలేదు

సర్దార్ మల్ కొన్ని తెల్లని లోహపుముక్కల్ని బజారులో రద్దీగా అమ్మే నిమిత్తం చితకకొడుతుండగా యీ ప్రమాదం జరిగిందని కొందరంటున్నారు.

ఈ భవనం 20 అడుగుల యెత్తున ఉంది. ప్రేలుడు అనంతరం ఒక క్షణం అది భూకంపం వలె కనబడింది. ఆ సమీప ప్రజలంతా కేకలువేస్తూ పరుగులు తీశారు.

ఆసుపత్రిలోని 11 గురూ క్రమంగా కోలుకొంటున్నట్లు నేటిరాత్రి తెలియవచ్చింది. వారికి ప్రమాదంలేదట.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి సాయంత్రము ఆసుపత్రికి వెళ్ళి గాయపడినవారిని పరామర్శించారు.

హైద్రాబాద్ మేయర్ శ్రీ రోషన్ అలీ తీవ్రమైన ప్రమాద మంటూ తెలిసిపోయినవారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. ఉస్మానియా ఆసుపత్రిలోచికిత్సపొందుతున్న వారిలో కొందరిపరిస్థితిప్రమాదకరంగా ఉందన్నారు.

గండం తప్పిన జాన్, శ్రీమతి బార్బారాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 13

అగ్రాకు వెళ్ళడానికై పాలం విమానాశ్రయం చేరుకొనేందుకు కారులో వెళ్తున్న జాన్ ఐసెన్‌హోవర్, బార్బారాలు యీఉదయం గండంగడిచిబైటపడ్డారు. వారు బయలుదేరినప్పుడు వానపడి రోడ్లన్నీ తడిగా ఉన్నాయి. వాళ్ళకారు నున్నటి రోడ్డుమీద వేగంగా పోతూ పట్టుతప్పి జారిపోయి డ్రయివర్ ఆసిన ఫలితంగా తిరోముఖంగా నిలిచిపోయింది. మళ్ళీ దాన్ని సరిచేసుకొని డ్రయివరు వాళ్లను క్షేమంగా విమానాశ్రయం చేర్చాడు.

ఉస్మానియా సిండికేట్ ఎన్నికలు

పోటీకి నిలుస్తున్న అభ్యర్థుల వివరాలు

హైద్రాబాద్, డిసెంబర్ 13

ఉస్మానియా యూనివర్సిటి సెనేటుకు సెనేటు నియోజక వర్గంనుండి ఎన్నుకోబడవలసిన నాలుగు స్థానాలకు యీరిగువ అభ్యర్థులు పోటీకి నిలిచారు:

శ్రీయుతులు కే. అచ్యుతరెడ్డి, డా॥ ఎం.చెన్నారెడ్డి, గోపాలరావుఎక్బోటే హరికిషన్‌సింగ్, పి.వి. నరసింహారావు కోదాటి నారాయణరావు, రామేశ్వరరావు, వాసుదేవనాయక్, మహ్మద్ యూనస్ సలీం.

సిండికేటుకు అకడమిక్ కౌన్సిల్ నియోజకవర్గమునుండి పోటీచేస్తున్న వారు వీరు:

శ్రీయుతులు సయ్యదలీ అక్బర్, డా॥ బంకట్‌చంద్ర, డా॥ ఐ. చలపతి నాయుడు, డా॥ జె. సి. కామేశ్వరరావు, డా॥ బి.కె. నాయక్.

ఎన్నికలు డిసెంబరు 19 వ తేదీన యూనివర్సిటీ ఆర్ట్సు కళాశాల లైబ్రరీ హాల్లోజరుగుతాయి.

బొంబాయిలో భవనం కూలి యిద్దరి మృతి

బొంబాయి, డిసెం 13

మధ్య బొంబాయిలో నేటి ఉదయం ఒక పాత రెండంతసుల మేడ మధ్య భాగం కూలి యిద్దరు వెంటనే మరణించారు, మరొకడు గాయపడినాడు.

జిల్లా పరిషత్తులకు నిబంధనావళి

రూపొందించేందుకు శ్రీపి. వి. నర్సింహారావు అధ్యక్షుడుగా ఉపసంఘం ఏర్పాటు

హైద్రాబాద్, డిసెం 13

జిల్లా పరిషత్తుల కాంగ్రెసు పార్టీల నాయకులు, ఉపనాయకుల సమావేశం నిన్న గాంధీ భవనంలో జరిగినప్పుడు క్రమశిక్షణను కచ్చితంగా పాటించాలని అఖిలభారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఉద్బోధించారు. భారతదేశంలో ప్రజాస్వామ్య విజయం యిట్టి వికేంద్రీకృత పరిపాలనా యూనిట్లు పనిచేయడంపై ఆధారపడి ఉంటుందని ఆయనన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించిన యీ సమావేశంలో పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల ఇన్‌చార్జి అయిన ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. నర్సింహారావు, ప్రధాన కార్యదర్శులు శ్రీ సూరల రామచంద్రారెడ్డి, వి. బసవరాజు, ఎ. పి. సి. సి. పంచాయితీవిభాగపు కన్వీనర్ శ్రీ కె. జనార్దనరెడ్డి కూడ పాల్గొన్నారు.

ముందుగా శ్రీ పిడతల రంగారెడ్డి ఆయాప్రాంతాల ప్రజాభ్యుదయానికి దోహదం చేసేటట్లు జిల్లా పరిషత్తుల కార్యక్రమాన్ని రూపొందించాలన్నారు. శక్తికొలదీ వారు ప్రజలకు సేవచేయాలి. ఆతరువాత శ్రీ వి. బసవరాజు గ్రామపంచాయతీ ఎన్నికల మొదలు, జిల్లా పరిషత్తుల ఎన్నికల వరకూ జరిగిన పనిని సమీక్షిస్తూ నివేదికను చదివారు,

చర్చ అనంతరం జిల్లా పరిషత్తులు సమర్థవంతంగా పని చేయడానికి కావలసిన బైలాస్‌ను రూపొందించే నిమిత్తము యీ క్రిందివారితో ఒక ఉపసంఘము నియమించబడింది: శ్రీ పి. వి. నర్సింహారావు(అధ్యక్షుడు, కన్వీనర్), శ్రీ విజయభాస్కరరెడ్డి (కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు), డా॥ ఎన్. ఎం. లక్ష్మీనరసయ్య (హైదరాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు), భాట్టం శ్రీరామమూర్తి (విశాఖ జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుడు), శ్రీ పి. నర్సిరెడ్డి (ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు కాంగ్రెస్ పార్టీ నాయకుడు).

మొత్తం జిల్లా పరిషత్తుల అధ్యక్షులు, ఉపాధ్యక్షుల సమావేశాల్ని జరపాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెల్లడించారు.

శ్రీ సూరల రామచంద్రారెడ్డి వందన సమర్పణం గావించారు.

ఇకముందు ఇండియా గురించి వెంట వెంటనే మాట్లాడగలను

అపూర్వమైన ఢిల్లీ పౌరసన్మానంలో భారత దేశానికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ హామీ

ఇండియా అభివృద్ధికి విదేశీ సహాయం అవసరం

న్యూఢిల్లీ, డిసెం 13

"భారతదేశం మనతరంలో ఒక గొప్ప దేశంగా రూపొందుతున్నది. స్వాతంత్ర్య పరిరక్షణ, ప్రపంచ సౌభాగ్యానికి గొప్ప కృషి చేస్తున్నది. మంచి పెట్టుబడి అవకాశాల్ని కల్గిస్తున్నది. ఇకముందు అవసరమైన ప్రతి సందర్భంలోనూ ఇండియా గురించి వెంటనే మాట్లాడగలను" అని నేడిక్కడ పౌర సన్మానానికి సమాధానమిస్తూ అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ హామీయివ్వగా ఢిల్లీలోని రామలీలా గ్రౌండ్స్‌లో యింతకు ముందెన్నడూ చేరియుండని అశేష ప్రజానీకం సుదీర్ఘ హర్షధ్వానాలు చేసింది.

సుమారు 10 లక్షల మంది ప్రజలు ఈ పౌర సన్మాన సభకు హాజరైనారు. ముందెన్నడూ తామెక్కడా యింతటి జన సమూహాన్ని చూడలేదని ఐసెన్ హోవర్, అతని బృందంలోని యితరులు, భారత నాయకులు వ్యాఖ్యానించారు. దీనిని తామెన్నడూ మరువలేమని వారన్నారు. ప్రజలంతా ప్రశాంతంగా ఉండటం విశేషమన్నారు.

ఐసెన్ హోవర్ సన్మానానికి జవాబిస్తూ భారతదేశంలో ఎక్కువ మంది ప్రజలున్నారనీ, వారు మరింత గొప్ప దేశంగా రూపొందాలని సంకల్పించుకొని అభివృద్ధి పథంలో పురోగమిస్తున్నారనీ అన్నారు.

విదేశీ సహాయం అవసరం

"అయితే మీకిప్పుడున్న డబ్బుకంటె ఎక్కువ డబ్బును రాబట్టినిదే భారతదేశం పూర్తిఅభివృద్ధిని సాధించలేదు. స్వాతంత్ర్య పరిరక్షణకు నిర్ణయించుకొన్న దేశం చేయవలసిందివిదేశాలనుండి ప్రియవేటు సహాయం. యితర ప్రభుత్వాలనుండి ఋణాల్ని, అవసరమైతే మిత్ర దేశాల గ్రాంటుల్ని-పొందటం," అని ఆయనన్నారు.

ఇకముందు భారతదేశంలో పెట్టుబడి పెట్టడానికిగల అవకాశాల్ని గురించి మాట్లాడుతుంటానని ఐసెన్ హోవర్ వాగ్దానం చేసేసరికి అశేష ప్రజానీకం పెద్దపెట్టున హర్షధ్వానాలు చేయడం జరిగింది.

ఒకేవిధమైన ఆశయాలు

అమెరికా, భారతదేశాలు శాంతి, స్వాతంత్ర్యాలపట్ల కలిగిఉన్న ఒకే విధమైన ఆశయాల్ని ప్రస్తావించి, "ఉభయ దేశాలకూ మధ్య 10 వేల మైళ్ళ దూరం ఉన్నా - భూమి, సముద్రము వేరు చేసినా- ప్రజాస్వామ్య ఆదర్శాలు, అభిప్రాయాల్లో మనము సన్నిహితులము, పొరుగువారిమి- మనం సన్నిహితంగానే ఉండాలి" అన్నారు.

అమెరికా కూటమి ఆశ్రయం

అంతకుముందు ఐసెన్ హోవర్ రాజకీయ, వ్యక్తి స్వాతంత్ర్యముపై మహాత్మా గాంధీ చెప్పిన మాటల్ని ఉదాహరించి, అమెరికాకూడ గాంధీజీ చెప్పిన అంశాలపై నమ్మకాన్ని కల్గి ఉన్నదన్నారు. పరస్పర ఆత్మరక్షణపై తమ వలె ఆలోచించేవారితో కలసి ఉండటాన్ని, ఆ విషయమై అమెరికా సూక్ష్మాల్ని వివేకవంతులు ఆమోదించగలరని తామాశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

మాతో ఏకీభవించేవారు సహాయపడవచ్చు

ప్రధాని నెహ్రూ ప్రసంగం

ఆతరువాత భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రసంగిస్తూ నాకుకొన్నదనీ, తమ ముందున్న దృశ్యాలన్నీ దానికి నిదర్శనమనీ ప్రధాని నెహ్రూ అన్నారు. "మీరు రేపు బయలుదేరేటప్పుడు ఈ దృశ్యాల్ని హృదయంలో ఉంచుకొంటారని ఆశిస్తున్నాను. భారతదేశం చాల విలువైన తన హృదయాన్ని మీకిస్తున్నది" అని నెహ్రూఅన్నారు. శాంతి విలువ ముందున్నటికంటె యిప్పుడు ఎక్కువగా ఉందన్నారు. నెహ్రూ హిందీలో ప్రసంగించారు.

ఢిల్లీ మేయర్ ప్రశంస

అంతకు ముందు ఢిల్లీ కార్పొరేషన్ మేయర్ శ్రీ దిల్లోన్‌చంద్‌శర్మ హిందీలో సువర్ణాక్షరాలతోగల సన్మాన పత్రాన్ని చదువుతూ ప్రపంచ శాంతికీ, వివిధ దేశాలమధ్య సహకార సాధనకూ ఐసెన్ హోవర్ అనన్యసామాన్యమైన కృషి చేస్తున్నారని తిర్గించారు. "మీరుచేసిన కృషివలన యిప్పటికీ అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గినందుకు కృతజ్ఞతలు. నేడు చరిత్ర గమనాన్నే మార్చగల నిర్ణయాలుచేయగల కొద్ది మందిలో మీరొకరు. వివిధ ఆర్థిక, రాజకీయ విభాగాలమధ్య శాంతియుత సహజీవనం, సహకార, అవగాహనలను పెంపొందింపజేయడానికి ఏ సమయంలోనైనా, ఎక్కడైనా ఉభయాగ్ర సమావేశం జరపడానికి మీరు సమ్మతించడం అభినందనీయం.

రాష్ట్రపతి భవనానికి ప్రధాని నెహ్రూ సాయింత్రం 4 గంటలకు వచ్చి ఐసెన్ హోవర్‌ను కారులో రామలీలా గ్రౌండ్స్‌కు తీసుకొనివచ్చారు. మార్గంలో 8 స్వాగతద్వారాలు ఏర్పాటు చేయబడినవి. టర్క్‌మన్‌గేట్ పూలతోనే ఏర్పాటు చేయబడింది. దారి పొడుగునా తోరణాలు అలంకరించబడి ఉభయదేశాల పతాకాలు ఉంచబడినవి. లక్షలాది ప్రజలుదారిపొడవునా అఖండ స్వాగతమిచ్చారు.

ఢిల్లీ పౌరుల తరఫున చక్కని కాశ్మీరీ కార్పెట్, బనారస్ జరీ వస్త్రం ఐసెన్‌హోవర్‌కు బహూకరించబడినవి.

రాష్ట్రపతి భవనంనుండి రామలీలా గ్రౌండ్స్‌కు వచ్చేదారిలో ఐసెన్ హోవర్ పొందిన స్వాగతం అపూర్వమైనట్టిది. 6,50,000 చదరపు గజాల వైశాల్యంగల రామలీలా గ్రౌండ్స్ జనంతో కిక్కిరిసిపోయింది. అయినా 10 లక్షల ప్రజలూ ప్రశాంతంగా ఐసెన్‌హోవర్ ప్రసంగాన్ని విన్నారు.

వీడ్కోలు సందేశం

రేపు ఉదయమే బయలుదేరి లెహరాన్ వెళ్ళనున్న ఐసెన్ హోవర్

ఆలిఇండియా రేడియో ప్రసారం చేయడానికి రికార్డయిన ఒక సందేశంలో అమెరికా, భారతదేశాల ప్రజలు తమ ప్రజల సందేశం, ప్రపంచ శాంతి అభివృద్ధికి ఒకేవిధముగా కృషి చేస్తున్నారనే నమ్మకంతో తాను భారతదేశంనుండి తిరిగి వెడుతున్నానని పేర్కొన్నారు.

"ఈ గొప్ప దేశంయొక్క సుహృద్భావం, మైత్రిని నా వెంట తీసుకొని వెళుతున్నాను. నాకు మీరిచ్చిన అపూర్వ స్వాగతానికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మీఅందరికీ జయం కలుగుగాక".

వి. ఎస్. నారాయణ
గవ్వాల & [illegible] బట్టల దుకాణం
9191, [illegible] హైదరాబాద్ – (ఆం. ప్ర.)
తగ్గింపు ధరలకు లభించును
క్రిస్మస్ పండుగ
గురించి సరికొత్త డిజైనులు బట్టలు దర్శించబడినవి.
Laxmi & Co.

కొత్త పేరు కాదు!
అయితే
అధునాతనమైన డిజైనులతో నూతన స్టాకు వచ్చినది!
బెంగుళూరు కటాన్
సిల్కు చీరెలు
కన్నుల పండుగైనవి, అందమైనవి మన్న చెప్పునది,
మీమనుల గుర్తించ [illegible]
ఫ్యాషన్స్
పార్కులేన్ (ఫోన్: 6258) సికింద్రాబాద్.
(A. A)

ALWAYS USE
SIRSILK
Fabrics
AGENTS
RUNGTA & CO
HYD'BAD . SEC'BAD
1340 — PHONE — 74251

Dr. S. M. Luqman

డా. ఎస్. ఎమ్. లుఖ్మాన్

శాస్త్ర సమ్మతమైన, కచ్చితమైన కంటి చికిత్సకు, ఇతర కంటి అవసరాలకు ఆంధ్రప్రదేశ్‌లో సుప్రసిద్ధులు.

జనతా ఆప్టిషియన్స్

ప్రొపయిటర్: ఎస్. ఎమ్. లుఖ్మాన్, నిజాంషాహిరోడ్, ఫోన్: నెం. 5141 వారితో సంప్రదించండి.

ఆంధ్ర నాటక కళా పరిషత్తు

తణుకులో జనవరి 20 నుండి 23 వరకు

గుడివాడ, డిసెం 13

ఆంధ్ర నాటక కళా పరిషత్తు 21వ వార్షిక మహాసభలు తణుకులో 20, 21, 22, 23 తేదీలలో జరుపుటకు సన్నాహాలు సాగుచున్నవి. మహాసభల సందర్భమున జరిగే నాటికా, నాటక ప్రదర్శన పోటీలలో పాల్గొనుటకు ఆంధ్ర, ఆంధ్రేతర ప్రాంతములనుండి 80 సమాజములు, 52 నాటకాలు, 49 నాటికలు ప్రదర్శించేందుకుదరఖాస్తులు పంపినవి. బాహుక, రాధ సాత్రాభినయానికి 44 దరఖాస్తులు వచ్చినవి. దరఖాస్తుల ప్రాథమిక పరిశీలనము, ఇతర పూర్వరంగ కలాపమంతా చురుకుగా సాగుతున్నది.

మహాసభలకు మైసూరు గవర్నరు శ్రీ, శ్రీ, జయచామరాజఉడయార్, భారత ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ ప్రభృతులు ఆహ్వానింపబడుతున్నారు.

అనంతపురం జిల్లా గ్రంథాలయ సంఘము

పద్మశ్రీ రంగనాథన్‌చే ప్రారంభోత్సవం

అనంతపురం, డిసెం 13

జిల్లాగ్రంథాలయ సంఘప్రారంభోత్సవము శ్రీ ఎ. చితంబర రెడ్డి ఎం. ఎల్. ఏ. అనంతపురం జిల్లా పరిషత్ చేర్మెన్ అధ్యక్షతన జరిగినది. పద్మశ్రీ ఎస్. ఆర్. రంగనాథన్, ప్రారంభోత్సవం చేసిరి. శ్రీ కల్లూరు సుబ్బారావు ఎం. ఎల్. ఏ. సంఘం తరఫునస్వాగత మొసంగిరి.

శ్రీ చితంబర రెడ్డి మాట్లాడుచు గ్రంథాలయచట్టము అమలు లోనికి వచ్చిన తర్వాత గ్రంథాలయములు చక్కగా నడుపబడుచు ప్రజారంజకములుగా నున్నవనిరి. గ్రంథాలయాభివృద్ధికి తాను జిల్లాపరిషత్ తరుపున కావలసిన సహాయము చేసెదననిరి.

తర్వాత పద్మశ్రీ డా॥రంగనాథన్ మాట్లాడుచు గ్రంథాలయాభివృద్ధికి. గ్రంథాలయ సంఘాలు చేయవలసిన కృషిని వివరించిరి. అమెరికా దేశములో 25,000 మంది సభ్యులు, ఇంగ్లాండ్ దేశంలో 12,000 మంది సభ్యులతో ఆదేశముల గ్రంథాలయ సంఘములు గ్రంథాలయాభివృద్ధికి విశేషమైనసేవ ఎట్లుచేసినది వివరించిరి. గ్రంథాలయ సంఘ సభ్యులు గ్రంథములకు, చదువరులకును, చదువరులకు వలయుగ్రంథములను సమకూర్చుటకు ఎక్కువకృషిని చేయవలెనని తెల్పిరి. గ్రంథాలయ సంఘసభ్యులు గ్రంథాలయముల నిర్వహణములో ఎట్టిపరిస్థితులలోను రాజకీయములతో కలుగచేసుకొనరాదని హెచ్చరించిరి.

శ్రీ ఆ. డి. జ్వాలనయ్య సంఘచరిత్రను సభికులకు నివేదించిరి. సంఘము తరపున మనరాష్ట్రములో మొదటిసారిగా స్థానిక గ్రంథాలయములలో పనిచేయుశ్రాంతి గ్రంథాలయాధికారులకు ఉత్సాహజనకముగా నుండుటకు గాను రెండు రోలింగు వెండికప్పులను ప్రతియేటా గ్రంథాలయ సంఘ వార్షికోత్సవములో ప్రదానము చేయుటకు గాను చేసిన ఏర్పాటును వివరించిరి.

తర్వాత శ్రీ ఎ. గో పి నాథ్ కు రాయదుర్గం శ్రాంతి లైబ్రేరియన్ గ్రంథాలయము అన్నిరంగములలో అభివృద్ధి గాంచినందులకును, ఎస్. ఆర్. రామయ్య చౌదరి, కల్యాణదుర్గం శ్రాంతి లైబ్రేరియన్‌కు గతసంవత్సరములో గ్రంథాలయమునకు ఎక్కువ సభ్యులను చేర్చినందులకు, రంగనాథన్ వెండి గిన్నెలను బహూకరించిరి.

తర్వాత శ్రీ దర్భాపల కృష్ణయ్య గ్రంథాలయములలో "స్వేచ్ఛావిపణి" నిగురించి ప్రసంగించిరి.

ప్రపంచాహార సంస్థ మొక్కల రక్షణ సంఘం సమావేశం

శ్రీయస్. కె. పాటిల్ సూచనలు

న్యూఢిల్లీ, డిసెంబరు 11

పంట తెగుళ్ళు, వ్యాధులవల్ల పంట చేలలోని, గిడ్డంగులలోని వ్యవసాయోత్పత్తులకు కలుగుతున్న అపార నష్టం చాలాఆందోళనకలిగిస్తున్నదనీ, వాటిని తొలగించడంవల్లవ్యవసాయోత్పత్తులు పెంపొందగలవనీ, అందువల్ల వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలలో మొక్కల రక్షణ కృషికి అత్యధిక ప్రాధాన్యం యివ్వాలనీ కేంద్రఆహార వ్యవసాయమంత్రి శ్రీయస్. కె. పాటిల్ మొక్కల రక్షణ సంఘము మూడవ సమావేశాన్ని ప్రారంభిస్తూ పేర్కొన్నారు ప్రపంచాహార సంస్థ, భారత ప్రభుత్వమూ పై సమావేశాన్ని ఏర్పాటుచేశాయి. నేటి ప్రపంచంలో మానవుడుచేసే ఏకృషి విషయములో కూడా ఒంటెత్తు విధానం పనికిరాదనీ ఉమ్మడి లక్ష్యాలూ, ఉమ్మడి ఆశయాలతో మన శక్తినీ, సంపదనూ సమీకరించి సహకార సమన్వయాలలోకృషి జరిపితేనే అద్భుతమైన ఫలితాలను సాధించగలమని కూడా శ్రీ పాటిల్ స్పష్టంచేశారు.

ఆహార వస్తువులు, వ్యవసాయోత్పత్తులూ అధికంగా పండించడమేవెనుకబడ్డ దేశాలకు ఈనాడు అతి ముఖ్య విషయమనీ, ఆ విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించాలనీ, తెగుళ్ళను నివారించి పంటల రక్షణకుచర్యలుముఖ్యం అనీ శ్రీపాటిల్ అన్నారు.

మనుష్యులకు, జంతువులకు సంబంధించిన వ్యాధులు ఎవిధంగా వ్యాపిస్తున్నాయో, పంటతెగుళ్ళు కూడా అదే విధంగా వ్యాపిస్తున్నాయనీ, ప్రపంచ దేశాలమధ్య రాకపోకలు సత్వరంగా సాగడానికి సౌకర్యాలు ఎక్కువవుతున్నందున, పంటతెగుళ్లుకూడా అతి త్వరితగతిని ఒకచోటనుంచి మరొకచోటుకు వ్యాపిస్తున్నాయనీ ఆయన చెప్పారు.

కేంద్ర ఆహారవ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ కె. ఆర్. దాస్లీ అంతకుముందు ప్రతినిధులకు స్వాగతం యిస్తూ మన దేశంలో అనేక రకాల పంటతెగుళ్ళు యిప్పటికీ వున్నాయనీ యింకా కొన్ని కొత్త వి దేశంలోకి రవాణా అయితే భరించలేమనీ యిప్పటికి దేశంలో 32 కోట్ల ఎకరాలభూమి సాగులో వున్నదనీ రెండు పంటలు పండే ప్రాంతాన్నికూడ లెక్కలోకి తీసుకుంటే మొత్తం 36 కోట్ల ఎకరాలు కాగలదనీ దేశంలోని శీతోష్ణస్థితి వర్షపాతం భూసారాలు ప్రాంతం ప్రాంతానికి వేరు వేరుగా వున్నందున అనేక రకాల పంటతెగుళ్ళకు యిది స్థావరమైనదనీ అన్నారు.

ఆగ్నేయాసియా, పసిఫిక్ ప్రాంత దేశాలలో తెగుళ్ళ నివారణకు మొక్కల రక్షణ సంఘం సూచించే చర్యలపట్ల భారతదేశం విశేషాసక్తి కలిగివున్నదనీ వివిధ రకాల మొక్కల అంతర్దేశ రవాణా విషయంలో గట్టి చర్యలు అవసరమనీ ఆయన చెప్పారు.

ప్రపంచారోగ్యసంస్థ ఉపప్రాంతీయ ప్రతినిధి శ్రీ కె. ఏ. జాన్నెట్ మాట్లాడుతూ ఆగ్నేయాసియా పసిఫిక్ ప్రాంతాల మొక్కల రక్షణ ఒప్పందం పై 12 ప్రభుత్వాలు సంతకాలు చేశాయని అన్నారు.

ప్రజలకు తిండి, బట్టా, వసతీ కల్పించాలంటే పంట తెగుళ్ళనుంచి పంటలను కాపాడాలనీ, మొక్కలను ఒక దేశంనుంచి మరొక దేశానికి రవాణా చేసేటప్పుడు భద్రత విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలని మొక్కల రక్షణ సంఘం అధ్యక్షుడు డా॥ టి. హెచ్. హారిజన్ తెలియచేశారు.

ఆరు వారాలపాటు జరిగే ఈసమావేశానికి 40 దేశాలనుంచి ప్రతినిధులు వచ్చారు.

పంటతెగుళ్ళు మొక్కలకు సోకే వ్యాధులవల్ల భారతదేశానికి అపారమైన నష్టం కలుగుతున్నదనీ మొక్కల రక్షణ సంఘాలను నెలకొల్పి ధనసహాయంచేసి తెగుళ్ళ నివారణ ఔషధాలను రైతులకు సరఫరాచేసి గత 12 ఏళ్ళుగా కృషిసాగిస్తున్నాయనీ శ్రీ పాటిల్ చెప్పారు.

అంతరిక్ష ప్రదేశ శాంతి యుత వినియోగం

ప్రాచ్య పాశ్చాత్య ఒప్పందానికి సమితి ఆమోదం

న్యూయార్క్, డిసెం 13

అంతరిక్ష ప్రదేశాన్ని శాంతియుత ప్రయోజనాలకుగాను వినియోగించడానికి అంతర్జాతీయ సహకారం సాధించేనిమిత్తం 24 రాజ్యాలకమిటీని ఏర్పాటుచేసట్లు ప్రాచ్య పాశ్చాత్య రాజ్యాలమధ్య ఒప్పందానికి ఐక్యరాజ్యసమితి గత రాత్రి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ ఒప్పందం అమలు జరిగిన తర్వాత అనుభవాలను సమీక్షించుకొనేందుకు 1960లో గాని లేదా 1961లో గాని అంతర్జాతీయ సమావేశం ఏర్పాటునకుకూడా అంగీకరించబడింది.

చిత్ర సీమ

రేలంగి ప్రభృతులకు సన్మానాలు

భారత ఫిలిం ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం 1960లో జనవరి 7న విజయవాడలో జరుగుతుంది. ఈ సందర్భంలో ఆంధ్రఫిలిం వాణిజ్య మండలి నూతన భవనాలకు ప్రారంభోత్సవం కూడా జరపాలని ఏర్పాట్లు చురుకు సాగుతున్నాయి. అప్పుడే ప్రఖ్యాత ఆంధ్ర సినిమా హాస్యనటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్యకు 116 చిత్రాలలో నటించడంపూర్తి చేసుకున్నందుకు సన్మానిస్తారు. అలాగే హిందీ సినీమాల సంగీత దర్శకుడుగా గత సంవత్సరం ఎన్నికైన ఆదినారాయణరావుకూ స్వర్ణసుందరి-ఫేమ్- దక్షిణాది చలనచిత్ర నటీమణిగా గత ఏడాది ఎన్నుకోబడిన అంజలీదేవికికూడా సన్మానాలు జరుగుతాయి.

ఈ సమావేశాలకు ప్రఖ్యాత దక్షిణాది ఫిలిం పారిశ్రామికవేత్తలతో పాటుగా హిందీ దర్శకులు శాంతారాం, మహబూబ్ ప్రభృతులుగూడా హాజరుకాగలరు.

ఎ. వి. ఎం.వారి "బర్ఖా"

ప్రఖ్యాత దక్షిణాది నిర్మాత ఎ. వి. మైయ్యప్పన్ క్రిస్మస్ నాటికి తన కొత్త సాంఘిక చిత్రం "బర్ఖా"ను విడుదల చేయబోతున్నారు. ఎ. వి. ఎం. వారి "భాభి" చిత్రం అఖిలభారత ఖ్యాతి నార్జించిన విషయం ఎల్లరకు తెలిసినదే. డిసెంబరాఖరులోగా "బర్ఖా" చిత్రం బొంబాయిలోని నాల్గుథియేటర్లలోను ఇతరత్రానూ విడుదల చేస్తారు.

"భాభి" చిత్రానికి పనిచేసినవారే "బర్ఖా" నిర్మాణంలోకూడా పని చేశారు. అంటే దర్శకత్వం కృష్ణన్-పంజు, సంగీతం చిత్రగుప్త, రచన రాజేంద్రకిషన్.

నిత్యజీవిత సంఘటనల్లోంచి నేతృత్వపర్వంగానే కాక హృదయంగమంగా సమకూర్చబడిన కథా సంవిధానంతో నడిచే "బర్ఖా" చిత్రంలో నందా, జగదీప్, సుభాకోలే, అనంతకుమార్, డేవిడ్, ముక్రి, నిరంజన్ శర్మ, లీలాచట్నీస్, ఉల్హాస్, పరశురాం, కుసుంధాకర్, రవికాంత్, నీలం, అచలసచదేవ్ మున్నగు తారాగణం పాల్గొంది. ఈ చిత్రంలో నందా, జగదీప్‌లు అపూర్వంగా నటించారని అనుకుంటున్నారు.

చలనచిత్రంగా "అన్నా కెర్నెనా"

"క్రెస్ ఆర్ ప్లయింగ్" చిత్రంతో ప్రఖ్యాతి గాంచిన సోవియట్ ఫిల్ము డైరెక్టరు మిహాయిల్ కలటోజోవ్ చేపచ్చేఏడాది, లియోటాల్‌స్టాయ్ నవల "అన్నా కెర్నెనా" చలన చిత్రంగా నిర్మించబడుతుంది. ఫిల్ము డైరెక్టరు మిహాయిల్ రోమ్ యీ చిత్రానికి స్క్రిప్టు వ్రాస్తున్నారు.

1960 లో జరుగనున్న యీ మహా రచయిత 50 వ వర్ధంతి సందర్భంగా యీ చిత్రం తీయబడుతుంది.

మిహాయిల్ కలటోజోవ్, కెమెరామన్ సెర్జీయరు సెవ్‌స్కీతో బాటు సైబీరియాలో "పోస్టుచెయ్యని వుత్తరం" అనే కొత్తచిత్రం షూటింగ్‌ను పూర్తిచేసుకుని వచ్చారు. యకూటియాలో వజ్రాల గనులను కనుగొనడంగురించి తెలియజేసే చిత్రమిది.

"మాస్ ఫిల్ము" స్టూడియో 1960లో విడుదలచేయనున్న 30 చిత్రాలలో "అన్నా కెర్నెనా" ఒకటి. (వచ్చేసంవత్సరం సోవియట్ దేశంలో మొత్తం 120 పూర్తి నిడివిచిత్రాలు విడుదలవుతాయి).

"మాస్ ఫిల్ము" స్టూడియో, యితర సోవియటు స్టూడియోలు నిర్మించే కొత్త చిత్రాలు సమకాలీన యితివృత్తాలు గలిగినవే. అనేక మందిప్రముఖ ఫిల్ము డైరెక్టర్లు యిటువంటి యితివృత్తాలనే చేపడుతున్నారు. కమ్యూనిస్టు కార్మిక దళాల సభ్యులైన యువయంత్రి నిర్మాతలగురించి సెర్గియస్ కెవిచ్ ఒక చిత్రము నిర్మిస్తున్నారు. యూలీ రైజ్మాన్ నిర్మిస్తున్న ఒక చిత్రంలో, స్వతంత్ర జీవితం ప్రారంభించిన సెకండరీపాఠశాలవట్టభద్రులు ప్రధాన పాత్రలుగా వుంటారు.

అనేక సాహితీ గ్రంథాలకు ఫిల్ము స్క్రిప్టులు వ్రాసిఖ్యాతిగడించిన వ్లాదిమిర్ పేట్రోవ్ కూడా ఆధునిక ఇతివృత్తాలు చేపడుతున్నారు. సోవియటు కళాకారుని గురించీ, అతని సృజనాత్మక కృషి గురించీ ఆయన "మానవుని మొహం" అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఇంతకు ముందు సంవత్సరాలలో వలెనే వచ్చే సంవత్సరం తీయబోయే చాలా చిత్రాలలో కూడా ద్వితీయ ప్రపంచయుద్ధ ఘటనలు, అందులో సోవియటు ప్రజల వీరోచిత చర్యలు యితివృత్తంగా వుంటాయి. వాటిని ప్రధానంగా, యుద్ధంలో స్వయంగా పాల్గొన్న చలనచిత్ర దర్శకులు నిర్మిస్తున్నారు.

గొప్ప ప్రజాదరణ పొందిన "నలభై ఒకటి" అనే చిత్రాన్ని నిర్మించనున్నారు చుక్‌రాయ్, ప్రమానిక దళ ప్రమానికుల గురించి "నిర్మలాకాశం" అనే కథను చిత్రంగా నిర్మిస్తున్నారు. చుక్‌రాయ్ యిటీవల నిర్మించిన "ఒక సైనికునిగాథ" అనే చిత్రం సోవియటు వెండితెరపై గొప్పవిజయ వంతంగా నడుస్తూంది. అది యుద్ధకాలానికి సంబంధించిన కథ.

ప్రసిద్ధ ఫిల్ముడైరెక్టర్లు వ్లాదిమిర్ నవుమోవ్, అలెగ్జాండర్ అలోవ్‌లు తమ కొత్తచిత్రంలో యుద్ధకాలపు తుదిరోజులలో జరిగిన ఘటనలను చిత్రిస్తారు.

సోవియటు రాజ్యస్థాపకుడైన లెనిన్ 90 వ జయంతి 1960 లో జరుగుతుంది. ఆసందర్భంగా సోవియటు స్టూడియోలు ఆయననుగురించి రెండు చిత్రాలు నిర్మిస్తాయి. వాటిలో ఒకటి అనటోలీరిబికోవ్ చే డైరెక్టు చేయబడుతుంది. అందులో 1900-1901 లో లెనిన్ జీవితము గురించీ, కృషిగురించీ తెలియజేయబడుతుంది. రెండవచిత్రం బోల్షివిక్ సినీమా వర్కర్లతోకలసి సమష్టిగా నిర్మించబడుతుంది. ప్రథమ ప్రపంచయుద్ధానికి ముందు పోలెండ్‌లో లెనిన్ పర్యటన యీచిత్రానికి యితివృత్తం.

నికొలై పొగొడిన్ లెనిన్ గురించి వ్రాసిన మూడు భాగాల ప్రసిద్ధనాటకంలో -తీసికి 1958లో రెనిజ్ బహుమతి వచ్చింది-మరి భాగం "విషాదమైన తృతీయ ఘట్టం" చిత్రంగానిర్మించడానికి "మాస్ ఫిల్ము" స్టూడియో సన్నాహం చేస్తున్నది.

మానవుడు నూరేళ్లు బతకగలడు

సోవియట్ శాస్త్రజ్ఞుని అభిప్రాయం

తిలిసీ, డిసెం 13

జార్జియన్ రిపబ్లిక్ కార్మిక ఆరోగ్య, వృత్తి వ్యాధుల పరిశోధనా సంస్థ డైరెక్టరు ప్రొఫెసర్ గియోర్గి పిర్సెవాలి "మానవుడు కనీసం నూరేళ్ళయినా జీవించడం సాధ్యమని" అన్నారు.

శతవృద్ధుల పరిస్థితులనూ జీవన పరిస్థితులనూ పరిశీలించేందుకు ఒక ప్రత్యేక దీర్ఘాయువుశాఖ యీసంస్థలో ఏర్పాటు చేయబడింది. అనంపూర్తి వివరాల ప్రకారం ప్రస్తుతం జార్జియాలో 90 ఏళ్లకు పైబడిన వయసు గలవారు 10,000 మందికిపైగా వున్నారు. వీరిలో మూడింట రెండువంతుల మంది స్త్రీలు.

వీరిలో పర్వతారోహకురాలు అలెగ్జిగువాకు 132 ఏళ్ళు, నల్లసముద్రతీరంలో జార్జియన్ గ్రామాలనివాసులు ఓస్మన్ జేనియాకు 125 ఏళ్ళు, యింకా ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న గియోర్గి బోల్కవాడ్జెకు 102ఏళ్ళు

జార్జియాలోని వివిధ శాస్త్రీయ సంస్థలు సాగించిన పరీక్షలు శతవృద్ధులలో చాలమంది ఆరోగ్యంగా హుషారుగా వున్నారనీ, వారిదృష్టి, దంతాలు గట్టిగా వున్నాయనీ, చెవులు చక్కగా పనిచేస్తున్నాయనీ, వారి రక్తప్రసరణ సవ్యంగా వున్నదనీ తెలియజేస్తున్నాయి. బాగా వృద్ధాప్యం వచ్చినవారు సాధారణంగా ఎప్పుడూ ఏదో ప్రయోజనకరమైన పనిపాటులు చేసుకుంటున్నారు. వారిలో చాలమంది పొలంపనిలోనూ, గృహ నిర్వహణలోనూ పాల్గొంటున్నారు.

దీర్ఘాయువుకు సంబంధించిన సమస్యల పరిశీలనకు ప్రత్యేకశాఖ నెలకొల్పబడక పూర్వమే యీ సంస్థ, అమెరికా, ఫ్రాన్స్, ఇండియా, ఫిన్లండ్ మొదలగు 15 దేశాలలోని 40 పరిశోధనా సంస్థలతో శాస్త్రవిజ్ఞాన సమాచారం యిచ్చిపుచ్చుకుంటూ వుండేది. (టాస్)

విశాఖదత్తుని "ముద్రారాక్షసం"

మాస్కో, డిసెంబరు 13

ప్రాచీన భారతీయ నాటక కర్త విశాఖదత్తుని "ముద్రారాక్షసం" తొలిసారిగా రష్యన్ భాషలో సోవియట్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తు వారి ప్రచురణాలయంద్వారా ప్రచురించబడింది. దీనిని వి. ఎర్మకోవ్ సంస్కృతం నుండి అనువదించారు. ప్రఖ్యాత సోవియట్ భారతీయ విద్యాధ్యయనవేత్త వ్లాదిమిర్ కలియనోవ్ యీ పుస్తకాన్ని పరిష్కరించారు.

విశాఖదత్తుని యీ గ్రంథం క్రీ. పూ. 4 వ శతాబ్దం చివరిలో గ్రీకు విజేతలపై జయప్రదంగా పోరాటం జరిగిన పిమ్మట మౌర్య పరిపాలన క్రింద దేశ ఏకీకరణ దశకు సంబంధించినది. ఆకాలపు గ్రంథాలలో మనకు లభ్యమవుతున్న యిటువంటి రచన వేరొకటి లేదు.

ఈపుస్తకంలో వున్న వ్యాఖ్యానంలో తెలియజేయ బడినట్లుగా విశాఖదత్తుడు నాటక రచనలో సిద్ధహస్తుడు.

ఈ నాటక కర్త రచించిన యితర నాటకాలలోని కొన్ని భాగాలుకూడా యిందులో చేర్చబడ్డాయి.

శ్రీప్రభాకర్ జీకి మాతృవియోగం

హైదరాబాద్, డిసెంబర్ 13

సర్వోదయ కార్యకర్త శ్రీప్రభాకర్ జీ తల్లి శ్రీమతి ప్రకాశమ్మ (65) అనంతపురంలో 8 వ తేదిన మరణించారు. ఆమె 18 సంవత్సరాలక్రితం తనకుమారుడి స్వయంగా గాంధీజీ పాదాలవద్ద నిలిపింది. ఆమె మరణ సమయానికి శ్రీప్రభాకర్ జీ దగ్గరకూడాలేరు.

చైనా వ్యతిరేక దినం

తెనాలి, డిసెం 13

చైనా వ్యతిరేక దినోత్సవ సందర్భములో తెనాలి మండల భారతీయ జనసంఘ్ ఆధ్వర్యమున 6-12-59 తేది ముఖర్జీ హాలులో శ్రీ యల్. రామనాథరావు (అడ్వకేటు) అధ్యక్షతన, సమావేశము జరిగినది.

సమావేశములో, కాశ్మీర్, గోవా సమస్యలవలె జాగు చేయక వెంటనే చైనా భారత్ సరిహద్దు సమస్యను పరిష్కరించవలెనని, భారతదేశంలో కూడా హంగరీ పరిస్థితి ఏర్పడకపూర్వమే "ఎల్లప్ప" లాంటి దేశద్రోహులైన జాతీయ వ్యతిరేక శక్తులపై కఠినమైన చర్యలను తీసుకొనవలసిన అవశ్యకతను గురించి జిల్లా జనసంఘ్ కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు, శ్రీ యల్. వి. పి. ఆర్. విశ్వేశ్వరశర్మ, డాక్టర్ ఆర్. శ్రీనివాసాచార్య మొదలగువారు మాట్లాడిన పిదప ఈ క్రింది తీర్మానములనుపకగ్రీవముగా ఆమోదించిరి.

1. చైనావారు ఆక్రమించిన భారత భూభాగాన్ని వదలివెళ్ళటానికి ఒక నిర్ణీతమైన తేదీ నిర్ణయించాలని, అలా వెళ్ళనిచో భారత సరిహద్దుల వరకు వారిని వెళ్ళగొట్టటానికి తగిన చర్యలు తీసుకొనవలయునని.

2. చైనా దురాక్రమణ వలన భారతదేశమునకు, కలిగిన నష్టములకు నష్టపరిహారము చైనావారిని కోరవలెననియూ.

3. చైనా భారతసరిహద్దు సమస్య పరిష్కరింపబడే వరకు కమ్యూనిస్టు పార్టీని నిషేధించవలెననియూ, జాతి వ్యతిరేకులపై కూడ కఠినచర్యలు తీసుకొనవలెననియు భారత ప్రభుత్వమును కోరడమైనది.

కార్యదర్శి శ్రీ ఎ. యన్ మాణిక్యారావు వందన సమర్పణ చేసిరి.

కర్నూలు పట్టణ కాంగ్రెసు అధ్యక్షత

తిరిగి శ్రీ పాలాది రామయ్య ఎన్నిక

కర్నూలు, డిసెం 13

కర్నూలు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులుగా తిరిగిఏకగ్రీవంగా శ్రీపాలాది రామయ్యనే ఎన్నుకున్నారు.

శ్రీ రామయ్యపేరును శ్రీ ఆర్. వి శేషాద్రి ప్రతిపాదించగా, శ్రీ యం. హుసేనప్పఅబ్దుల్ గనీఖాన్ బలపరిచారు

తర్వాత జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి పురపాలక సంఘ అధ్యక్షులు, శ్రీ మహబూబ్ అలీఖాన్ ఇంకా తదితరులు అభినందిస్తూ శ్రీ రామయ్యను కొనియాడారు.

అఖిలభారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ నీలం సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందులకుగాను జిల్లాలో పంచాయతీ సమితులలో అందరూ కాంగ్రెసు సభ్యులే గెలుపొందినందులకు శ్రీ సుబ్బారెడ్డిని అభినందిస్తూ తీర్మానించారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ హాజీసయ్యద్ అహమ్మద్ బాషా- మున్సిపల్ కౌన్సిలర్ కార్యదర్శులు, శ్రీ యస్. రామలింగయ్య, యం. హుసేనప్ప, పి. యల్లయ్య యింకా 12 మందికార్యవర్గ సభ్యులు నియమింపబడ్డారు. యింకా యితర వర్గాలనుండి 12 మందిని పట్టణ కాంగ్రెసు సభ్యులుగా కో-ఆప్టు చేసుకొనేందుకు అధ్యక్షులకు అధికారమివ్వబడినది.

కర్నూలు పట్టణంలో మండలకాంగ్రెసు సంఘాలకు ఎన్నికైనవారువీరు

ఎ మండలం: అధ్యక్షులు: ఇట్లూరు కృష్ణమూర్తి, కార్యదర్శి కె. రామలింగప్ప. బి. మండలం: అధ్యక్షులు యన్. పద్మనాభయ్య, కార్యదర్శి కె. వెంకటసుబ్బయ్య, సి. మండలం: అధ్యక్షులు యస్. సి. లక్ష్మయ్య, కార్యదర్శి కె. లక్ష్మణసింగ్, డి. మండలం అధ్యక్షులు యం. అబ్దుల్ గనీఖాన్, కార్యదర్శి డి. నాగప్ప, ఇ. మండలం: అధ్యక్షులు జి. చౌడయ్య, కార్యదర్శి ఎ. అయ్యన్న. (మా-వి)

సి, బాద్‌లో సరస ధరల దుకాణాల మూసివేత

ఈ నెల 31 నుండి

సికిందరాబాద్, డిసెంబరు 13

సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న సరసధరల దుకాణాలను యీ నెల 31 వ తేదీనుండి రద్దుచేయడానికి నిర్ణయించబడినట్లు తెలుస్తున్నది. ఈ దుకాణాలకు సప్లయిస్ శాఖ నుండి సరిగాధాన్యంతగినంతఅందకములేదట

సివిల్ సప్లయిస్ గోదాముల్లో మంచిధరం నియ్యంలేదనీరద్దుబియ్యం మాత్రమే సప్లయి చేయబడుతున్నందున ఎన్నిసార్లు అభ్యర్థించినా వినే నాధుడే లేకపోతున్న పరిస్థితుల్లోసరసధరల దుకాణాల్ని మూసివేసుకోడం తప్పనిసరి గత్యంతరం లేకపోయిందనీ నేడొక ప్రకటనచేయబడింది.

గత ఐదు మాసాలుగా 14 సరసధరల దుకాణాలు సికిందరాబాదులో కార్పొరేషన్ ఆధ్వర్యాన నడుస్తున్నాయి.

గ్రామీణ భారతంతో ఐక్ పరిచయం

ఆగ్రావద్ద బిచ్‌పురి, లారాండాల సందర్శన: తాజ్‌మహల్‌వద్ద అశేష ప్రజ స్వాగతం

ఆగ్రా, డిసెం 13

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, తన బృందంతోపాటు భారతప్రధాని శ్రీ నెహ్రూతో కలిసి న్యూఢిల్లీనుండి ఈఉదయం 10.05 గంటలకు ఖేరియా విమానాశ్రయం చేరుకొని వెంటనే ప్రపంచ ప్రఖ్యాతమయిన తాజ్‌మహల్‌ను బిచ్‌పురి, లారాండా గ్రామాల్ని సందర్శించిన అనంతరం మధ్యాహ్నం 12.54 లకు బయలుదేరి తిరిగి 1.17 లకు న్యూఢిల్లీ చేరారు.

ఐసెన్‌హోవర్ ఎన్నడూ కూడా తన ఆదివారపు ప్రార్థనలను మానుకోడు. అందుకే ఆయన ఈఉదయమే రాష్ట్రపతిభవన్ నుండి రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌తో బాటు బయలుదేరి ఢిల్లీలోనిరెఫెడ్రల్ చర్చికి వెళ్ళారు డా॥ రాజేంద్రప్రసాద్ చర్చికి హాజరు కావడం ఇదే ప్రథమం. ఇద్దరు ప్రెసిడెంట్లకు రైట్ రెవరెండ్ లార్డు బిషప్ ఎఫ్. ఆర్. డి. వాలిన్, రెవరెండ్ ఎర్నెస్ట్ జాన్‌లు స్వాగతమిచ్చారు. వెండిచట్రములో బిగించబడిన చర్చి చిత్రాన్ని వారు ఐక్‌కు బహూకరించారు. తరువాత చర్చినిధికోసం సంచి అందరివద్దకూ తీసుకురాగా ఐసెన్‌హోవర్ జేబునుండి చేతికివచ్చినన్ని పదిరూపాయల నోట్లుతీసి సంచిలోవేశారు.

తాజమహల్ సందర్శనానికి ఐక్ బయలుదేరి పాలం విమానాశ్రయం చేరి అక్కడనుండి తన విమానములో ఆగ్రాచేరాడు. ఐక్, నెహ్రూలు ఖేరియా విమానాశ్రయం చేరగానే ఆగ్రా డివిజన్ కమిషనర్ శ్రీ బి. డి. సన్యాల్, గ్రూప్ కెప్టెన్ శ్రీ భట్, జిల్లా మేజస్ట్రేట్ తదితర అధికారులు స్వాగత మిచ్చారు. విమానాశ్రయం వద్ద చేరిన ప్రజానీకం హర్షానికి చిరునవ్వుతో జవాబిస్తూ ఐక్ నెహ్రూలు కారులో జనానికి సమీపముగా చుట్టుతిరిగారు. వెంటనేవారు తాజమహల్ సందర్శనానికి వెళ్ళారు. తాజమహల్ వద్ద జనం అన్ని కట్టుబాట్లను త్రోంచుకొని పోలీసుల అడ్డంకికి కూడాదాటి వచ్చి ఐక్‌కు, నెహ్రూకు స్వాగతమయిచ్చారు.

ఐక్ బ్రహ్మాండమయిన ముఖ ద్వారాన్ని చూస్తూ పోర్టికోలో నిలబడగా నెహ్రూ దానిపై లిఖించబడిన ఖురానుఅంశాల్ని తెలియజెప్పారు. చంద్రకాంత శిలా కాసారం వద్ద నిలబడి ఐక్ ఫొటో తీయించుకున్నారు.

తాజమహల్ నుండి ఐక్ బయల్దేరిన తరువాత సర్క్యూటుహౌస్ వరకు కారులోవెళ్ళి పిమ్మట హెలికాప్టర్‌లో ఎక్కి బిచ్‌పురి గ్రామం చేరాడు.

ఐక్ తన హెలికాప్టర్‌లో బిచ్‌పురి గ్రామంవద్దగల "బలవంత్ విద్యాపీఠం" అనుపేరగల వ్యవసాయ కేంద్రాన్ని చేరాడు. ఈ కేంద్రము అమెరికా సహాయ పథకం క్రింద వ్యవసాయ పరిశోధనలు సాగిస్తున్నది. దాన్ని సందర్శించిన పిమ్మట ఆయన లారాండా గ్రామం చేరాడు.

లారాండా గ్రామంలో 180 ఇండ్లు వున్నాయి. అవన్నీ చక్కగా వెల్లవేయబడ్డాయి. ఇండ్లముందు అలికి ముగ్గులు పెట్టారు. ధన్యవాద తోరణాలు గ్రామమంతటా కట్టారు. గ్రామమంతా పరిశుభ్రంగా ఉంచబడింది. పశువులన్నీ కూడా కడిగి శుభ్రపరచబడ్డాయి. మొత్తానికి ఆ గ్రామం ఒక సంత బజారువలె హడావిడిగా తయారయింది. శీతాకాలపు చిరెండలో గ్రామీణుల తలపాగాలు, మహిళల చీరెలు ఆధరణాలు కాస్త తళతళలాడాయి. లారాండాలోని మొత్తం జనాభా 835 మందీవచ్చి ఐక్ స్వాగతోత్సవములో పాల్గొన్నారు. ఫొటోగ్రాఫర్లు. సినీకెమెరాలవారు ఫొటోలు తీసుకుంటుంటే గ్రామీణ యువతులంతా సిగ్గుచూపులతో ప్రక్కలకు ఒదగడాన్ని ఐక్ వింతగా చూశాడు.

లారాండా గ్రామంలోని భూవసతి 957 ఎకరాలు; అందులో 40 ఎకరా

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

డిసెంబరు 15 మంగళవారం

ఉ॥ 6-30 సుప్రభాత్ (ఎ.ఠి), 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని, 7-00 తె.వా., 7-15 కోట రామ కృష్ణయ్య: వయొలిన్, (విజయవాడ నుండిరిలే), 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము పారిశ్రామిక వార్తలు వారం వారం, సినీగీతి (ఠి), 1-00 మాధవ్ రావ్ పోత్‌దార్, 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసుడు, 1-50 తె-వా, 2-00 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు -ఉర్‌దూ-, 2-50వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు సహజీవనము: పౌర శాస్త్రతలు హక్కులు ప్రసంగము పి. సరస్వతి జరుగుతున్న వ్యవహారాలు, పాఠశాలల నుండి వచ్చిన వార్తలు, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 సాహిత్యనందిని సారస్వత కార్యక్రమము, నవలల్లో వాస్తవికత ప్రసంగం డి. రామలింగం, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు -ఉర్‌దూ-. 7 50 పుస్తక సమీక్ష -ఉర్‌దూ-, 8-00 శ్రోతలు కోరిన పాటలు (ఠి), 8-30 సి.హెచ్, భీమశంకరరావు: అష్టపదులు (ఎ-ఠి), 8-45 ఢిల్లీ నుండి రిలే, 8-55 విరామ సంగీతం (ఠి), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 పటేల్ స్మారక ప్రసంగాలు (ఢిల్లీనుండిరిలే), 10-15 శాస్త్రీయ సంగీత్ (ఎ-ఠి), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 వయొలిన్:నిలయవిద్వాంసుడు, 2-20 ఎస్. ఎస్. రాజు, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, గ్రామస్థుల రేడియో గోష్ఠి: ఎరువులు వేయు పద్ధతి, ఆయురారోగ్యాలు: ఇన్‌ఫ్లుయంజా ప్రసంగ్రము, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం విశేషాలేమిటి? నూతన వ్యవసాయ పరికరాలు, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 లయ విన్యాసం (ఎ-ఠి), 9-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 శాస్త్రీయ సంగీతం (ఠి), 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1మీ (840 కిలోసై)

ఉ॥6-30శుభోదయం, 6-40భక్తిరంజని, 7-00 తె.వా, 7-15 కోట రామ కృష్ణయ్య:వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-00ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైద్రాబాద్ నుండి రిలే), 1-00ప్రారంభము1-30చల్లాకృష్ణమూర్తిశాస్త్రి 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 వేణువు: నిలయవిద్వాంసుడు 3-45 హైద్రాబాద్ నుండి రిలే, 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 హైదరాబాద్ నుండి రిలే, 7-45 పిల్లలపాటలు (ఎ-ఠి) 8-00 కోట రామ కృష్ణయ్య: వయొలిన్, 8-30 శ్రోతలు కోరిన పాటలు (ఠి), 9-00 ఆం.వా, 9-15 రాగతాళ మాలిక -ఎ ఠి-, 9-30 ఢిల్లీ నుండి రిలే, 10-15 ప్రకటింపబడును, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రధానోపాధ్యాయుల విద్యాగోష్ఠి

హైద్రాబాద్, డిసెం 13

తెలంగాణాలోని వేరువేరు జిల్లాలలోని హెడ్మాస్టర్ల విద్యాగోష్ఠి వారందినాలు శ్రీ సంతానం మద్రాస్ అధ్యక్షతన జరిగినది. దానిలో విద్యార్థులకుప్రధానోపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు సహాయోపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు పాలకులకు, ప్రధానోపాధ్యాయులకు సంఘమునకుగల విషయములు4పృష్ఠాలుగా చర్చించబడినవి.ఈగోష్ఠి11వ తేదీతో ముగిసింది. శ్రీ నూకల సత్యనారాయణ సెమినారునుగూర్చి సంస్కృత పద్యములు చదివిరి.తుదినాడు అల్పాహారవిందుకూడా జరిగింది.

చేతి వృత్తుల మండలి లక్ష్యాలూ, సాధించిన విజయాలు

శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ

[అఖిలభారత చేతి వృత్తుల మండలి అధ్యక్షులు]

చేతయారీ వస్తువుల పట్ల దేశంలో ఆసక్తిని పెంపొందించడంలోనూ, మైనందిన జీవితంలో అవి వహించదగు పాత్రను గురించి తెలియజెప్పడంలోనూ అఖిలభారత చేతి వృత్తుల మండలి గత ఏడేళ్ళలోనూ సాగించిన కృషి చాలా పరకూ సఫలమయింది. ఇదివరకు ఎవరో కొద్ది మంది సంపన్నులు పోషిస్తూ వుండిన చేతి వృత్తులను యీనాడు ప్రజలే విశేషంగా ఆదరిస్తున్నారు. భారతదేశంలో చేతి వృత్తులు పూర్వోన్నత్యాన్ని పొందుతున్నాయి.

మేలిరకం నమూనాలను రూపొందించడంపైనే చేతి వృత్తుల అభివృద్ధి ఆధారపడి వుంది. దేశంలో పటు ప్రాంతాల్లో యీ మండలి నమూనా కేంద్రాలను నెలకొల్పింది. ఈ యేడాది యీ కేంద్రాలు విస్తరణ కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నాయి. వృత్తి పనివారల యిళ్లకువెళ్లి, వారికి కొత్త నమూనాలు ప్రదర్శించి చూపుతున్నారు.

ఆదివాసి వృత్తులు

ఆదివాసి ప్రజలకు విశిష్టమైన వృత్తి పనులు వచ్చును. వాటిని అభివృద్ధి చేయడానికి యీ మండలి పూనుకుంది. ఆదివాసి ప్రజలు ఎక్కువగా నివసిస్తున్న నీలగిరులలో యిందుకు సాంది జరిగింది. తోడాజాతి స్త్రీలు అల్లిక పనికి పెట్టింది పేరు. అక్కడ ఒక కేంద్రం యేర్పాటు చేయబడింది. అక్కడ తయారైన అల్లిక సరుకు యిప్పుడిప్పుడే తొలిసారిగా బజార్లకు ఎక్కుతోంది. వాటిపై ప్రజలకు అప్పుడే మోజు ప్రబలింది.

కొయ్య వస్తువుల తయారీకి కోటాజాతి ప్రసిద్ధికెక్కింది. వారిది సంప్రదాయ సిద్ధంగా అబ్బిన నైపుణ్యం. అక్కడ కొయ్య వస్తు తయారీ కేంద్రాన్ని నడుపుతున్నారు. నీలగిరి కొండలలో తేయాకు తోటలలో అప్పుడప్పుడు పనిచేసే బార్లియల్ ఆదివాసులకోసం బుట్టల అల్లకం కేంద్రాన్ని నెలకొల్పబోతున్నారు. మైసూరు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లోనూ, త్రిపురా, మణిపూర్‌లలోనూ చాపల అల్లకం కేంద్రాలు స్థాపించారు.

పండుగల రోజులలో ఉత్సవాలు జరిపేందుకు యీ మండలి ఒక ప్రణాళికను రూపొందించింది. నిరుడు ఢిల్లీలో "దివాలీ మేలా" జరిగింది. చేతి వృత్తులలో తయారైన అనేక వస్తువులను ప్రదర్శించారు. విక్రయించారు. అది జయప్రదమవడంతో, ఆ కార్యక్రమాన్ని కొనసాగించాలని తలపెట్టారు.

రంగస్థల వృత్తులు

రంగస్థల వృత్తులను అభివృద్ధిచేసేందుకు చేతి వృత్తుల మండలి నిరుడే పూనుకుంది. ఈ సంస్థ సహాయంతో కీలుబొమ్మల తయారీ కేంద్రం ఒకటి పనిచేస్తోంది. అక్కడ కొత్తగా తయారైన కీలుబొమ్మలను అప్పుడే ప్రదర్శనలకు ఉపయోగిస్తున్నారు.

ఇంతేగాక, రంగస్థల నటనకవసరమయ్యే రంగులూ, దుస్తులూ, నగలూ, కిరీటాలూ మొదలైనవాటినియీమండలి సేకరించింది. చాలా అమూల్యమైన వాటిని సేకరించడమయింది. వాటిని ఒక ప్రత్యేక ప్రదర్శనశాలలో ప్రదర్శిస్తారు. ఇలాంటి ప్రదర్శనశాలను నెలకొల్పడం మనదేశంలోనేగాక, ఆసియాలోనే యిది ప్రథమం.

కుర్చీలూ, మేజాలూ మొదలైన ఫర్నిచర్ సామగ్రిని తయారుచేయడానికి కూడా నమూనాలు రూపొందిస్తున్నారు. న్యూఢిల్లీలో వీటి తాలూకు ఒక ప్రదర్శనాన్ని కూడా యేర్పాటు చేశారు. ఆ వస్తువులు ప్రజలకు బాగా నచ్చాయి. వాటికి కొత్త భారతీయ నమూనాలను రూపొందించడంలో తగు సలహాలిచ్చేందుకుగాను యీ మండలి యిద్దరు డేనిష్ నిపుణులను భారతదేశానికి రప్పించింది.

ఆట బొమ్మలు

ఆట బొమ్మల తయారీ పట్ల యీ మండలి ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తోంది. బొంబాయిలో నెలకొల్పిన కేంద్రం భారతీయతను చిలికించే కొత్త కొత్త ఆట బొమ్మలను తయారుచేస్తూ విశిష్టమైన కృషిచేస్తోంది. బజారులలో అమ్ముడుపోతున్న ఆట బొమ్మలను చూసి, వాటి ఉత్పత్తిదారులకు కొత్త నమూనాలను అందజేస్తోంది. పాత బొమ్మలకు రంగులువేసి అవి కొత్తవిగా కనిపించేటట్లు చేసేందుకు కూడా కృషి సాగుతోంది. కొత్త నమూనాలలో ఆట బొమ్మల తయారీని ప్రోత్సహించే వుద్దేశంతో వాటిని తయారుచేస్తున్న ఫ్యాక్టరీలకు కొత్త నమూనాలూ, మచ్చు ఆట బొమ్మలూ పంపుతున్నారు కూడా.

నాణ్యం పెంపుదల

ఏ సరుకుకైనా నాణ్యం వుంటేనే కొనేవాళ్లు దానికోసం ముచ్చట పడతారు. అందుకే నాణ్యమైన సరుకు ఉత్పత్తి అయ్యేటట్లు చూసేందుకు యీ మండలి ఉద్యమం సాగిస్తోంది. ఎంత అపురూప నైపుణ్యమూ, పనివాడితనమూ వున్నా, నాణ్యం లేకపోతే, ఆ సరుకు విలువ పూజ్యంకదా. పైగా, నాణ్యంలేని సరుకును తయారుచేసి పంపడంతో మన ఎగుమతులు కూడా దెబ్బతింటాయి. అందుకే చేతి వృత్తులలో నాణ్యాన్ని పరీక్షించే పద్ధతిని ప్రవేశపెట్టవలసిందని యీ మండలి రాష్ట్ర ప్రభుత్వాలపై పత్రికి తీసుకు వచ్చింది. ఇందుకోసం, ప్రతీ రాష్ట్రమూ నియమించే ఉద్యోగి జీతాన్ని తానే భరిస్తానని కూడా యీ మండలి వారికి తెలియజేసింది.

చేతిఅద్దకం

యంత్రాల అద్దకం ముఖ్యంగా జవుళి మిల్లులలో విరివిగా రావడంతో చేతి అద్దకం పని మూలపడింది. అందువల్ల చేతి అద్దకం పనికి తగు రక్షణ కల్పించేందుకు యీ మండలి ప్రయత్నిస్తోంది. ఫ్యాక్టరీ అద్దకందార్లు, జవుళి శాఖ కమిషనరూ, చేతి వృత్తుల మండలి ప్రతినిధుల ఉమ్మడి సమావేశాన్ని కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసింది. చేతి అద్దకం పనికి రక్షణ కల్పించే విషయాన్ని ఆ సమావేశం చర్చించి, రెండేళ్ళ వరకూ ప్రస్తుత పరిస్థితిని యథాతథంగానే కొనసాగనివ్వాలనీ యీలోగా యాంత్రిక అద్దకం పరిశ్రమ విస్తరణకు అనుమతి యివ్వరాదనీ ఆ సమావేశం నిర్ణయించింది. ఈలోగా చేతి అద్దకం పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేందుకు అఖిలభారత చేతి వృత్తుల మండలి నిధులు సమకూరుస్తుంది. చేతి అద్దకంతో వచ్చే కష్టమైన నమూనాలను యంత్రాలనుపయోగించి అద్దడం కష్టం. అందువల్ల చేతి అద్దకం పనికి తగు రక్షణ కల్పించకపోతే ప్రపంచమంతా ప్రసిద్ధికెక్కిన అపురూపమైన నమూనాలెన్నో కాల గర్భంలో నశించిపోయే ప్రమాదం వుంది.

ఎగుమతులు

ఇటీవల చేతి వృత్తుల అభివృద్ధి సంస్థను నెలకొల్పడంతో భారత చేతి తయారీ వస్తువుల ఎగుమతి వ్యాపారరంగంలో నూతన శకం ఆరంభమయింది. నిజానికి మనచేతయారీ వస్తువులకి విదేశాలలో విక్రయ సౌకర్యాలు కల్పించడానికి యింతవరకూ క్రమబద్ధమైన కృషి సాగనేలేదు.

విదేశ మార్కెట్లను గురించి ప్రత్యేక పరిశీలనలు యిప్పుడు జరుగుతున్నాయి. అమెరికాలో మన చేతయారీ వస్తువులకుగల విక్రయావకాశాలను పరిశీలించి ఫలితాలను ఎగుమతి వ్యాపారుల ప్రయోజనార్థం ప్రచురించారు. వీటి ఎగుమతులను పెంపొందించడానికి యీ సంస్థ యింకా అనేక చర్యలు తీసుకుంటోంది. విదేశాలనుంచి గట్టి జేరాలు వచ్చిన ఎగుమతి వారులను అప్రమత్తిస్తోంది. వారికి అవసరమైన ముడి పదార్థాలను సంపాదించడంలో తోడ్పడుతోంది. నిరుటికంటె యీ ఏడాది చేతయారీ వస్తువుల ఎగుమతులు మెరుగ్గా వున్నాయి. భారత దేశంలో చేతి వృత్తులలో తయారయ్యే వస్తువులను ప్రపంచమంతటా మంచి గిరాకీ ఏర్పడేటట్లు చూడడంలో యీ సంస్థ కృషి ఫలించగలదని ఆశించబడుతోంది.

సూర్య రశ్మితో నడిచే వ్యోమ నౌకలు

అంతరిక్షంలో సూర్య రశ్మితో నిరంతరంగా తిరుగుతూ అక్కడి విశేషాలు భూలోకానికి పంపుతూ ఉండే వ్యోమ నౌకల నిర్మాణం త్వరలోనే కార్యరూపం దాల్చవచ్చును. ఉచితంగానిరంతరంగాసూర్యకిరణాల నుండిపుష్కలంగా వెలువడేసౌరశక్తి- అంతరిక్ష నౌకలను నడపడానికి వాటికై అవి నడవడానికి - అన్నిటికంటే చౌకఅయినదీ, అన్నిటికంటే అతి తేలికైనదీ, సురక్షితమైనదీ కావచ్చును.

సూర్య రశ్మినీ, సౌర శక్తి ప్రసారాన్ని ఇందుకు వినియోగించుకోవాలన్న ఆతురతలోఉన్న అమెరికన్ శాస్త్రవేత్తలు, ఇంధనావసరంలేకుండా అంతరిక్ష యానానికి తోడ్పడే సౌర శక్తి సాధనాలను రూపొందించారు. కృత్రిమ ఇంధన శక్తితో అంతరిక్షంలోకి పంపిన తరువాత ఏశక్తీ లేకుండా ఉండే వాటికంటే సౌరశక్తితో పనిచేసే వాహనాలు మరింత ఉపయోగకరమైనవిగాను చెప్పినట్టు చేయించటానికి వీలైనవిగాను, ఎక్కువపనులు చేయించటానికి వీలైనవిగాను ఉండవచ్చునని అమెరికన్ పరిశోధనలవల్ల తేలిన అంశాలు సూచిస్తున్నవి.

అమెరికా శాస్త్రవేత్తలు తయారు చేసిన వాటిలో "సౌర తెరచాప" (సోలార్ సెయిల్) ముఖ్యమైనది. చాల ఉపయోగకరమైందిగా కూడా కనపడుతున్నది. పడవకు వేసే తెరచాప గాలిని ఎట్లా ఉపయోగించుకుంటుందో ఈ కొత్తసాధనం సూర్యకాంతిని అట్లానే ఉపయోగించుకొంటుంది. దీనిని లాస్ అలమోస్ సైంటిఫిక్ లేబరేటరీ (న్యూ మెక్సికో)లో తయారు చేశారు. వ్యోమ నౌకలో మడతపెట్టిఉండే తెరచాప రాకెట్ ద్వారా దాని గమనపథంలోకి పంపబడుతూంది. ఇదొక పలచని ప్లాస్టిక్ రేకు చక్రం. దానికి ఆవిరిరూపంలో వున్న అల్యూమినం పూత వేస్తారు. అంతరిక్షంలో ఈ "తెరచాప" తెరచుకొని సూర్యరశ్మిని శక్తిగా మార్చుతూ అది ఆకర్షబడిన ఉపగ్రహాన్ని నడిపిస్తుంటుంది. ఇది క్రమంగా వలయాన్ని పెంచుతూ చివరికి భూమి తదితర గ్రహాల ఆకర్షణ శక్తికి అందనంత దూరం ఉపగ్రహాన్ని తీసుకుపోతుంది. తెరచాప మధ్యను అమర్చిన "సైరోస్కోప్" లనే సాధనాలను రేడియో సంకేతాల ద్వారా మార్చుతూ ఈ ఉపగ్రహాన్ని కోరిన విధంగా నడిపించవచ్చును. అంటే సూర్యునిచుట్టూ, లేదా చంద్రునిచుట్టూ లేదా ఇతర గ్రహాల చుట్టూరా ఎక్కడ కావాలంటే అక్కడ ఆ ఉపగ్రహాన్ని ప్రదక్షిణలు చేయించవచ్చును. పరాంతరిక్షశూన్య ప్రదేశం గనుక దీనికి అక్కడ ఎటువంటి అవరోధాలు రావు. కనుక అనేక సంవత్సరాలపాటు ఇది పనిచేస్తూ ఉండగలదు. 1,000 పౌనుల తూకం గల ఒక ఇట్టి తెరచాప (ఇదిమైలులో నాల్గోవంతు వెడల్పు ఉంటుంది) ఒక ఉపగ్రహాన్ని అంగారక గ్రహానికి తీసుకుపోయి తిరిగి భూమికి తీసుకు రాగలదని లాస్ అలమోస్ శాస్త్రజ్ఞులు అంచనా వేశారు.

అంతరిక్ష పరిశోధనలకు సూర్య రశ్మిని అమెరికా ఇదివరకే వినియోగిస్తున్నది. ప్రస్తుతం అంతరిక్షంలో పరిభ్రమిస్తున్న నాల్గవ ఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహం 23,000 మైళ్ళ దూరం నుంచి సమాచారం పంపుతున్నది. ఇది సౌర శక్తితోనే పనిచేస్తున్నది.

దీనిమీద ఉన్న 4 "పాడిల్ చక్రాల" మీద అమర్చిన 1000 సౌరఘటాలు దీనికి కావలసిన శక్తిని సేకరిస్తుంటవి. ఈ ఘటాలు సేకరించిన సౌరశక్తి విద్యుచ్ఛక్తిగా మార్చబడుతుంది.

కాగా సూర్య కాంతిని సరాసరి శక్తిగా మార్చటం ఇప్పుడు కొత్తగా కనిపెట్టారు. ఇందుకు ఉపయోగించే అనేక సాధనాలను అంతరిక్షంలో పరిశీలించవచ్చును. ఇటువంటి వాటిలో ఇటీవల వెట్టింగ్ హౌస్ ఎలెక్ట్రిక్ కార్పొరేషన్, బోయింగ్ ఎయిర్ క్రాఫ్ట్ కంపెనీ తయారు చేసిన సౌరశక్తితో పనిచేసే ఉష్ణ విద్యుదుత్పాదక పరికరం ఉపయోగకరమైందిగా కనపడుతున్నది. దీనిలో ఒక అద్దంగాని, అల్యూమినం షీటుగాని, రిఫ్లెక్టరుగాని పనిచేస్తుంది. ఇది సూర్యకిరణాలను సేకరించి కేంద్రీకరిస్తుంది. విభిన్న ఉష్ణోగ్రతలు వుండే రెండులోహపు ముక్కలమీదికి ఈ రిఫ్లెక్టరును ఫోకస్ చేసినప్పుడు ధారావాహికంగా ప్రవహించే విద్యుచ్ఛక్తి జనిస్తుంది. ఈ జనరేటర్‌ను పూర్తిగా దోషరహితంగా తయారు చేసినప్పుడు తేలికగా, మట్టసంగా, మన్నికగాఉంటుందనుకొంటున్నారు. ఈ ఉపయోగాలేగాక దానికి తరువాత సంరక్షణ (మెయింట్‌నెన్సు) పని ఏమీ ఉండదు. కనుక ఇది అత్యంత ఉపయోగకరమైన శక్తి ఉత్పాదక సాధనంగాఅంతరిక్షయానానికి పనికివస్తుంది.

వ్యోమ నౌకలు నడపటానికీ, అంతరిక్ష పరిశోధనలో ఉపయోగించే ఇతర పరికరాలు పని చేయటానికి సౌర శక్తిని వినియోగించుకోవటం అనేది ఇంకా శైశవ దశలో వున్నది. అయితే దీని భవిష్యత్తు ఉజ్జ్వలంగా కనపడుతున్నది. మామూలు మానవ నిర్మిత ఇంధనాలకంటే సౌరశక్తి చాల చౌకగా లభిస్తుంది. తెంపులేకుండా, నమ్మకంగా లభిస్తుంది. ఈ ఉపయోగాలను వినియోగించుకొని శాస్త్రజ్ఞులు ముందు చూడటానికి వింతగా కనపడే వ్యోమ నౌకలను నిర్మించవచ్చును.

చేతయారీ వస్తువులకు మేలిరకం డిజైన్లు

చేతివృత్తుల విషయంలో డిజైన్లకు ఉన్న ప్రాముఖ్యం ఇంతింత అనరానిది. దేశవిదేశాలలో మన చేతయారీ వస్తువులు పెద్ద ఎత్తున అమ్ముడుపోవాలంటే కమనీయమైన డిజైన్లు, ముచ్చట గొలిపే పనితనం అవసరం. కొత్త డిజైన్లను గురించి పరిశోధనలూప్రయోగాలుజరిపి, చేతయారీ వస్తువులు శబలరమణీయంగా రూపొందేట్టు చూడడంకోసం అఖిల భారత చేతివృత్తుల మండలి దేశంలో వివిధ ప్రాంతాల్లో డిజైను కేంద్రాలను నెలకొల్పింది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా అటు వాడుకోడానికి అనువుగానూ, ఇటు చూడడానికి ఇంపుగానుఉండే మేలిరకం డిజైన్లను రూపొందించడానికి ఈ కేంద్రాలు కృషిచేస్తున్నాయి. ప్రాంతీయ చేతివృత్తులను ప్రజాదరణ పాత్రం చేయడానికి ఇవి ముఖ్యముగా తోడ్పడుతున్నాయి. చేతి వృత్తుల మండలి ఇంతవరకు దేశంలో నాలుగు డిజైను కేంద్రాలను నెలకొల్పింది. వాటిలో ఢిల్లీ డిజైను కేంద్రం ఒకటి. ఢిల్లీ, పంజాబు, యు. పి., రాజస్థాన్‌లలోని సాంప్రదాయిక చేతివృత్తుల పునరుజ్జీవనానికి యీ కేంద్రం అమేయంగా కృషి చేస్తోంది. మొదట్లో ఈ కేంద్రం కాందిశీక మహిళలకు జీవనోపాధి అయిన రఫియా పనిలో ప్రయోగాలు ప్రారంభించింది. క్రమంగా యీ కేంద్రం తన కార్యకలాపాలను విస్తరింపజేసుకొని లోహ సామగ్రులు, కొయ్యచెక్కడం, నల్లని మృణ్మయ పాత్రలు, పింగాణీ నగల తయారీవంటి రకరకాల ప్రాంతీయ చేతివృత్తులకు సంబంధించి ప్రయోగాలూ, పరిశోధనలూ సాగిస్తోంది.

కంటికి ఇంపుగావుండి, వాడకానికి అనువైన వస్తువులను రూపొందించడానికి ఈ కేంద్రంలో సృజనాత్మక శక్తిగల చేతిపని నిపుణులను అనేకమందిని నియమించారు. ఈ విధంగా తయారించిన డిజైన్లను ఆయా వృత్తి పనివారికి, చేతి తయారీ వస్తువుల ఉత్పత్తిదార్లకు, ఉత్పత్తిశాల్ల సహకార సంఘాలకు అందిజేస్తున్నారు. అచ్చంగా తాము పంపిన నమూనాలకు పోలిన వస్తువులనే తయారుచేయాలనీ, పనితనం ఉన్నత ప్రమాణంలో ఉండాలనీ, కేంద్రం పట్టుపడుతోంది. అనేకమంది చేతి పనివారి పనితనాన్ని పరిశీలించి, కేంద్రంలో అర్హులైన వారిక్షేత్రాలను రిజిస్టరుచేయడం జరిగింది. కేంద్రం వివిధ ఉత్పత్తి సంస్థలతో అనుబంధం ఏర్పాటుచేసుకొని, తాము తయారుచేసిన నమూనాలను అవి విరివిగా వాడుకోనేటట్టు చూస్తోంది.

ఢిల్లీకేంద్రం సాగిస్తున్న కార్యకలాపాలలో ముఖ్యమైనది ఒకటి ఏమిటంటే, ప్రాంతీయ చేతివృత్తులను క్రమబద్ధంగా సమగ్రంగా సర్వే చేయడం. ఈ సర్వేలో చేతివృత్తులకు సంబంధించిన సాంకేతిక విషయాలు, డిజైన్లు ఆయా చేతివృత్తులలో పని చేస్తున్న వారిసంఖ్య నిపుణులైన చేతి పనివారికి సంబంధించిన వివరాలు, చారిత్రక విషయాలు మొదలైనవి సేకరిస్తున్నారు. వివిధ వృత్తులలో కానవచ్చే నమూనాల ఫొటోలను గూడా సేకరించి, కేంద్రంలో భద్రపరుస్తున్నారు.

కాంగ్రా, చునార్, ఖుర్జా, పోక్రాన్, బనారస్‌మృణ్మయపాత్రలు, కులూ, సాఫ్ ద్వారా నగకట్టు, హోషియార్పూర్ దంతపు పని, జయపూర్ ఆగ్రాలలో రాయి, చలువరాతి పని నగీనా, సహారన్పూర్‌లలోని కొయ్యచెక్కడం, ఉదయపూర్, బనారస్, జలంధర్‌లలోని లక్కపని, జయపూర్‌లో ఇత్తడి పని, ఢిల్లీ,హైదరాబాద్‌లలోని లోహసామగ్రి తయారీ పని ఈ వివిధ వృత్తులకు సంబంధించి ఢిల్లీ కేంద్రం తొలి సర్వేలు జరిపింది. జోధ్పూర్, జయసాల్మేర్, జయపూర్‌లలోని చేతివృత్తులు, సంగనీర్, జోధ్పూర్, ఉదయపూర్‌లలోని చేతిఅద్దకపు వస్త్రాలు వీటికి సంబంధించిన సర్వేలు పూర్తి అయాయి.

దేశంలో డిజైన్ల నాణ్యాన్నీ, పనితనాన్నీ పెంపొందించి, చేతి వృత్తులను అభివృద్ధిపరచడంలో డిజైను కేంద్రాలు ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. చేతివృత్తులలోని ఆనవంతక సంప్రదాయాలను అభివృద్ధి పరచి, ప్రజలలో సౌందర్యపిపాసను పెంపొందించడానికి ఈ కేంద్రాలలో జరుగుతున్న పరిశోధనలూ, ప్రయోగాలూ అపారంగా తోడ్పడగలవు. సముజ్వల భవితవ్యంకోసం ఎదురుచూస్తున్న మన శిల్పులకు సమాచార సహాయాలతో పాటు ఉద్దీపనాన్నికూడా కల్గించే భవ్యయోగాలు - ఈడిజైనుకేంద్రాలు.

నేడే చూడండి

సాగర్ — హైద్రాబాద్. రాజేశ్వర్ — సికింద్రాబాద్. మార్కండేయ — వరంగల్.

ఆటలు: 6-0 మరియు 9-30 గం॥

విరువ్ ప్రొడక్షన్స్ వారి

పెళ్లిమీదపెళ్లి

నిర్మాత దర్శకుడు బి.విఠల ఆచార్య

సంగీతం రాజన్ & నాగేంద్ర. రచన: జి.కృష్ణమూర్తి

(Trupix) ఈస్టు ఇండియా విడుదల.

7 వ సంయుక్త వారం!

శ్రీ సారథి స్టూడియోస్ వారి

* భాగ్యదేవత *

(సారథి స్టుడియో హైద్రాబాద్‌లో తయారుచేయబడినది)

దర్శకుడు:- తాపీచాణక్య.

ప్యారడైజ్ - (ఫర్ కండిషన్డు) సికింద్రాబాద్.

ఆటలు: 6-00, 9-30. గం॥

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ వరంగల్.

(Trupix) నవయుగ విడుదల.

10 వ సంయుక్త వారం!

సాహితి ఆర్టు ప్రొడక్షన్స్

* బండరాముడు *

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, హేమలత, సూర్యకాంతం, రాజనాల, రమణారెడ్డి, రేలంగి,

రీగల్ — హైద్రాబాదు. రహత్ — ముషీరాబాదు.

ఆటలు:- 6-00, 9-30 గం॥

ప్రభాత్-నిజామాబాదు. భారత్-మహబూబ్‌నగర్

పూర్ణా విడుదల.

ప్రేక్షకులచే థియేటర్లు క్రిక్కిరిసిపోవుచున్నవి.

బసంత్ పిక్చర్స్ వారి

హనుమాన్ పాతాళవిజయం

(తెలుగు)

మాటలు-పాటలు: ... డైరెక్షన్ ... మ్యూజిక్ ...

శ్రీ శ్రీ. బాబూభాయి మిస్త్రీ. విజయభాస్కర్.

ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్.

ఆటల సమయములు: 6-30 మరియు 9-30 గం॥

నేటి నుండి: లక్ష్మి వరంగల్.

(Nima) చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

మున్‌సపుకోర్టు లక్వెట్టిప్యాట ఆదిలాబాదు జిల్లా

కేసు నెంబరు 9-1-1959

1 నజీముల్లా సాహాబ్ — వాది

బనాం

1 అఫ్జల్ ఖాం మరియును ప్రతివాదులు

కేసు వారసత్వం కేసు,

గౌరవనీయులైన శ్రీ సాహెబుజాదా మీర్ అహమ్మదుఅలీఖాం బి. ఏ. యల్. యల్. యం. మున్సిఫ్ మెజిస్ట్రేటు లక్వెట్టిప్యాటగారి వద్ద వేటు యిమాంఖాన్‌గారి ఆస్తివిషయములో దావా వేయబడినది. సదరు కేసులో ప్రతివాదులైన 1. నిమ్మగడ్డ శివరామయ్య తండ్రి క్రిష్టయ్య కులం కమ్మవారు మరియు 2. యిడ్డుగంటి రంగనాయకమ్మ భర్త వెంకట నారాయణ కులం కమ్మవారు యింతవరకు కోర్టులో హాజరు కాలేదు వారికి యిందుమూలముగా తెలియచేయునది ఏమనగా తేది 21-12-59 సోమవారంనాడు యీ కోర్టులో హాజరుఅయ్యి జవాబు యివ్వవలెను. లేనియడల వారి పరోక్షమున విచారణజరిగి తీర్మానం చేయబడును.

ఇట్లు

మీర్ హైదుద్దీన్ అహమదుఖాన్

సిరిస్తెదార్ మున్‌సపుకోర్టు లక్వెట్టిప్యాట.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

నెం	పని పేరు	కంటాక్టు మొత్తము ఉజ్జాయింపు	బయానా మొత్తం చాలాను రూపమున మాత్రమే	పనిపూర్తి చేయు కాలము	టెండరు ఫారం ఖరీదు
1.	హైద్రాబాదు నగరము సైఫాబాదులో సాదతు భవనమువద్ద రెండస్థుల 5 హెడ్ కానిస్టేబుల్సు క్వార్టర్లు మరియు ఒక బ్లాకు 16 క్వార్టర్లు 8 క్వార్టర్లు మొదటి అంతస్తునందు 8 క్వార్టర్ల క్రింది భాగమున కట్టుటకు.	2,06,000/-	5150/-	10 నెలలు.	13.26
2.	హైదరాబాదు, పిరు చేనువద్ద పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లకు క్వార్టర్లు ఒక బ్లాకు క్వార్టర్లు రెండంతస్తులవి, మొదటి అంతస్తునందు 2 క్వార్టర్లు, క్రింది భాగమున రెండు క్వార్టర్లు మరియు 3 బ్లాకులు హెడ్ కానిస్టేబులు క్వార్టర్లు, ఒక్కొక్క బ్లాకు 4 క్వార్టర్లు క్రింది భాగమున 4 క్వార్టర్లు మొదటి అంతస్తునందు కట్టుటకు.	2,17,500/-	5440/-	10 నెలలు	13.26
3.	ఒక బ్లాకు పోలీసు హెడ్ కానిస్టేబుల్సు క్వార్టర్లు రెండస్తులవి, మొత్తం 4 క్వార్టర్లు. 2 క్వార్టర్లు క్రింది భాగములోను, 2 క్వార్టర్లు మొదటి అంతస్తులోను, మరియు 2 బ్లాకులలో 20 పోలీసు కానిస్టేబుల్

పూసా గోధుమ జాతులు

[డాక్టర్ బి. పి. పాల్]

(డైరెక్టరు భారతీయ వ్యవసాయ పరిశోధనాసంస్థ, న్యూఢిల్లీ)

మనదేశంలో పరిత్వాత్వాత గోధుమే ముఖ్యమైన ఆహార ధాన్యపు పంట. అందువల్ల దైతాంగం అధికోత్పత్తిని సాధించడానికి వీలుగా, మేలి రకం గోధుమ జాతులను రూపొందించడం చాలా అవసరం.

దేశంలో మేలిరకం గోధుమ జాతులను సృష్టించడానికి ప్రయత్నిస్తున్న ప్రధాన కేంద్రాలలో భారతీయ వ్యవసాయ పరిశోధనాసంస్థ ఒకటి. ఈసంస్థ ఆదిలో బీహారులో పూసా అనే గ్రామములో ఉండేది. దరిమిలాను 1936లో న్యూఢిల్లీలో అది ఉన్న ప్రస్తుత స్థలానికి దానిని తరలించడం జరిగింది. ఈ సంస్థ పూసాలో ఉండగానే అంటే, ఈశతాబ్దిలోని ప్రథమ దశాబ్దిలోనే మేలిరకం గోధుమ జాతుల ఉత్పత్తి కార్యక్రమం ప్రారంభమైంది. భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థకు పూసాతోగల ఈ సంబంధాన్ని బట్టి, దానిని నేటికీ పూసా సంస్థ అనే ప్రజలు వ్యవహరిస్తున్నారు. ఇక్కడ సృష్టి అవుతున్న మేలిరకం ఆహారధాన్యంజాతులను "న్యూపూసా" లేక "ఎస్. పి. జాతులని గూడా వాడుతూ ఉంటారు.

తొలిరకం పూసా గోధుమలు

ఈ శతాబ్ది ప్రారంభంలో దేశంలో పండిస్తూ వచ్చిన గోధుమజాతులు రకరకాలవిగా ఉండేవి. వాటి కాలు బడిలోనేమి, ధాన్యం నాణ్యంలోనేమి బహు తారతమ్యం ఉండేది. కీ. శే. సర్ ఆల్బర్టు హోవార్డ్ పూసాలో చేసిన కృషిఫలితంగా ఎస్. పి. 4 అనే కొత్తజాతి గోధుమ ఈ శతాబ్ది ప్రథమ దశాబ్దంలో ఇక్కడ రూపొందింది. ఇది బీహారు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బొంబాయి రాష్ట్రాలలో విరివిగా వాడకంలోకి వచ్చింది. దేశములో తయారు అయిన మొదటి మేలురకం గోధుమజాతి ఇదే. విదేశాలలోగూడా దీనికి బహుమతులు లభించాయి. రకరకాల శీతోష్ణస్థితులలో, నేలలలో పెరిగే ఈ జాతిని ఇతర జాతులతో సంకరపరచి, మేలి రకమైన కొత్తజాతులను సృష్టించడానికి దానిని విరివిగా వాడుతూ వచ్చారు. ఆస్ట్రేలియా, దక్షిణ రొడీషియావంటి విదేశాలలోకూడా ఇది పెద్దయెత్తున వాడుకలోకి వచ్చింది. క్రమంగా ఈ సంస్థలో ఎస్. పి. 52, ఎస్. పి. 80-5, ఎస్. పి. 111, ఎస్. పి. 114, ఎస్. పి. 125, ఎస్. పి. 165 జాతులను గూడా రూపొందించారు. ఈ వివిధ రకాల జాతులు దేశంలో బాగావ్యాపించిపోయాయి.

తెగుళ్ళకు తట్టుకునే గోధుమజాతులు

ఈ సంస్థలో సృష్టించిన తొలి గోధుమ జాతులు మంచి నాణ్యమైన ధాన్యాన్ని పుష్కలంగా ఉత్పత్తి చేసేవే అయినా, అవి మనదేశంలో మామూలుగా పంటను తగిలే అనేక రకాల తెగుళ్ళకు లోనయేవే. మచ్చల తెగులు, కాటుక తెగులు, నల్లగింజల తెగులు అనే రకరకాల బూజు తెగుళ్లు గోధుమలను సోకుతూ ఉంటాయి. వీటిలో మచ్చల తెగులు చాలా ముఖ్యమైనది. ఇది ఆకులకు, కాండానికీ, వెన్నుకు, గింజలకు తగిలి, పంటను అపారంగా నాశనంచేస్తుంది. కాటుక తెగుళ్ళలో ఒకరకం తెగులు కంకులకు సోకుతుంది. దానితో కంకులు నల్లబడిపోతాయి. నల్లగింజల తెగులు సోకితే, గింజలు నల్లబడి, ఈచుకుపోయి, కుళ్ళు వాసనవేస్తాయి. ఇక ఆ పంటను వాడుకోడానికి ఏమాత్రం వీలుండదు; అది గంగపాలే.

పైజెప్పిన తెగుళ్ళలో కొన్నిటిని రసాయనాలద్వారా అదుపులోకి తేవచ్చుగాని ఈ ప్రక్రియచాలా క్లిష్టమైంది, ఖర్చుతోకూడినది. అందువల్ల తెగుళ్ళకు తట్టుకునే మేలిరకం జాతులను సృష్టించడం ఒక్కటే సులభమైన తరణోపాయం.

కాని ఇలాంటి జాతులను సృష్టించడం అంటే మాటలతో పని కాదు. ఎందుకంటే ఒకటి, ఈ తెగుళ్లు రకరకాలవి ఉన్నాయి. రెండు, తెగులును కల్గించేది బూజుజాతే అయినా ఆ బూజు జాతిలోనే రకరకాల జాతులు ఉన్నాయి. ఒక జాతి ఒక రకం గోధుమపైరును తాకితే, మరో జాతి మరో రకం గోధుమ పైరుకు సోకుతుంది. ఒక్క మచ్చల తెగులుకు కారణభూతమైన బూజుజాతులే 38కి పైగా ఉన్నాయి. అంటే ఈవ్యాధులతో పోరాడడం సహస్ర ఫణాలు కల్గిన సర్పంతో పోరాడడం వంటిది. ఈ మేలిజాతుల ఉత్పత్తి ఎంత కష్టభూయిష్టమైన పని అయినా ఉత్పత్తిదార్లు, వ్యాధిలక్షణ శాస్త్రజ్ఞులు, వ్యవసాయ ఆర్థిక నిపుణులుకలిసి ఓపికతో దీర్ఘకాలం పాటు పరిశోధనలు సాగిస్తే ఒత్కృం తప్పక పిడ్డిస్తుంది. కృషికి తగిన ప్రతిఫలం తప్పక లభిస్తుంది. ఒక కొత్తజాతిని సృష్టించడానికి అయే వ్యయానికి అనేక రెట్ల డబ్బు ఒక్క ఏడాది పంటలోనే రాబట్టుకోవచ్చును. ఈ అణుబాంబు అంతరిక్ష యంత్రయుగంలో మేలిరకం ధాన్యం జాతులను సృష్టించడంవల్ల కలిగే లాభం ఏమిటో సామాన్య ప్రజానీకానికి నేటికీ సుబోధంగా అవగాహనకావడంలేదు. కాని అటువంటి జాతులంటూ ఉన్నాయని దైతుకు తెలిస్తే, వాటి ప్రాధాన్యాన్ని అతడు నెన్నెంటనే గుర్తించగలుగుతాడు.

తెగుళ్ళకు తట్టుకొనే మేలిరకం ధాన్యపు జాతులను సృష్టించాలంటే, ఆ వ్యాధుల లక్షణాలేమిటో, వ్యాధి దేనివల్ల కలుగుతుందో, వ్యాధినికల్గించే బూజులు మొదలైన వాటిలో యెన్నెన్ని జాతులు ఉన్నదీ, వ్యాధి పోకడానికి అనువైన వాతావరణాది పరిస్థితులు యేమిటో ఇవి అన్నీ శోధించి తెలుసుకోవలసి ఉంటుంది. వీటినిగూర్చి వ్యవసాయ వ్యాధి లక్షణ శాస్త్రజ్ఞులు పరిశోధనలు జరపాలి. ఉత్పత్తిదారు రకరకాల ధాన్య జాతులను సేకరించి, వాటిలో పంట ఎక్కువగా పండేవి యేవో, నాణ్యమైనగింజలను యిచ్చేవి యేవో, ఏయే రకాల లక్షణాలు ఏయే జాతులకు ఉన్నదీ సవివరంగా పరిశీలించాలి. వ్యాధి లక్షణశాస్త్రజ్ఞుల సహాయంతో ఉత్పత్తిదార్లు కృత్రిమంగా వ్యాధి సోకించినా దెబ్బ తినని జాతులను వేరుపరచాలి. ఈ వ్యాధి నిరోధకత్వం అనేది చాలా సందర్భాలలో ఆనువంశికంగా సంక్రమిస్తూంటుంది. ఇలా ఆనువంశికమైన వ్యాధి నిరోధక శక్తి కల్గిన జాతులను కనిపెట్టిన తర్వాత నాణ్యం, రాలుబడి, బాగా ఉండి యితర సల్లక్షణాలు కల్గిన వేరు జాతులతో వాటిని సంకరపరచి, వాటి సంతతిలోంచి ఇటు వ్యాధి నిరోధక శక్తిని, అటు ఆ యితర సల్లక్షణాలను పుడికిపుచ్చుకొన్న మిశ్రమ జాతులను వేరుపరుపవలసి ఉంటుంది. ఇందుకు అనేక ఏళ్ళ శ్రమ అవసరం అవుతుంది. ఈ మిశ్రమ జాతులను అనేక ప్రాంతాలలో వేర్వేరు పరిస్థితులలో పైరు చేసి, అవి నిజంగా ఉత్తమమైనవేనని ప్రయోగరీత్యా తేల్చుకున్న తర్వాతనే వాటిని రైతుకు పెద్ద ఎత్తున విడుదల చేయవలసిఉంటుంది.

ఇదే పద్ధతిలో వ్యాధి నిరోధక జాతులను యీ సంస్థలో సృష్టిస్తున్నారు. ఆగ్రా విశ్వవిద్యాలయానికి చెందిన కీర్తిశేషులు డాక్టర్ కె. సి. మెహతా కృషి ఫలితంగా మచ్చల తెగులుకు సంబంధించిన వైజ్ఞానిక సమాచారం పుష్కలంగా లభ్యమైంది. వెంటనే 1935 సంవత్సరంలో సిమ్లా వద్ద యీ సంస్థ పర్యవేక్షణలో వ్యాధి నిరోధక గోధుమ జాతులను సృష్టించడానికి ఒక ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారు. ఆతర్వాత 1949 నుంచి యీ సంస్థకింద న్యూఢిల్లీ, పూసా, భోవాలీ, ఇందోర్, వెల్లింగ్టన్‌లలో కూడా యీ కృషిని ప్రారంభించారు. ఇందోర్, వెల్లింగ్టన్‌లలోని కేంద్రాలలో గట్టి రకం జాతులను, సాంబ్లా, ఖాఫ్లీ జాతులను సృష్టిస్తున్నారు. ఇతర కేంద్రాలలో రొట్టెల తయారీకి ఉపయోగించే వ్యాధి నిరోధక గోధుమ జాతులను సృష్టిస్తున్నారు.

7000 గోధుమ జాతులను సేకరించి, వాటి లక్షణాలను పరిశీలించి, మేలి రకం దేశవాళీ జాతులతో వాటిని సంకరపరచి, క్రొత్త మిశ్రమ జాతులను సృష్టిస్తున్నారు. ఈ నాడు తయారు అయిన ఎస్. పి. గోధుమ జాతులు మచ్చల తెగులుకు, ఒక రకం బూజు తెగులుకు రెంటికీ కూడా తట్టుకోగల్గినవే. ప్రస్తుతము నల్ల గింజల తెగులుకుకూడా తట్టుకోగల్గిన గోధుమ జాతుల సృష్టికోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఎస్. పి. 700 పరంపర

మచ్చల తెగులును ఒక రకము కాటుక తెగులును నిరోధించే ఎస్.పి. 700 పరంపరలోని గోధుమ జాతులను మొదటగా విడుదల చేశారు. వీటిలో ఎస్. పి. 700, ఎస్. పి. 718, ఎస్. పి. 761, ఎస్. పి. 770 బాగా వాడుకలోకి వచ్చాయి. ఎస్. పి.710 ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, సౌరాష్ట్ర, పశ్చిమ బెంగాలులలోనూ, ఎస్. పి. 718 ఢిల్లీ, రాజస్థాన్‌లలోను, బొంబాయి, ఒరిస్సాలలోని కొన్ని ప్రాంతాలలోను, ఎస్. పి. 761 బీహారులోను, ఎస్. పి. 770 ఉత్తర పర్వత ప్రాంతాల్లోను బాగానాటుతున్నారు.

ఆ తర్వాత వివిధ రకాల మచ్చల తెగుళ్ళను తట్టుకొనేజాతులనుసృష్టించడానికి ప్రయత్నాలు జరిగాయి. వాటి ఫలితంగా ఎస్. పి. 797, 798, 799 ఉత్పత్తి అయాయి. ఇవి నలుపు, గోధుమ రంగు, పసుపుపచ్చ మచ్చల తెగుళ్లను తట్టుకోగల్గుతాయి. ఎస్. పి. 797 వెంగాలులోను, తక్కిన రెండు బీహారులోను, ఎస్. పి. 798 సౌరాష్ట్రలోను బాగా ఉపయోగించబడుతున్నాయి.

ఎస్. పి. 800 పరంపర

ఆతర్వాత మరికొన్ని వ్యాధి నిరోధక గోధుమ జాతులుసృష్టించబడ్డాయి. కాటుక తెగులుసితోపాటు మూడు రకాల మచ్చల తెగుళ్ళకూ తట్టుకొనే ఎస్. పి. 809 ఉత్తర భారతంలోని పర్వత ప్రాంతాలలో బాగా అల్లుకుపోయింది. అందమైన కంకులతో రకరకాల పరిస్థితులలో ఏపుగా పెరిగే ఎస్. పి. 824 ఉత్తర భారతంలోని మైదానాలలో బాగా వ్యాప్తిచెందే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఎస్.పి. 823 బరానీ సాగుకు అనువైనది. దీని గింజలు బాగుంటాయి. ఎస్. పి. 829 మిగతా వాటికంటే చాలామేలిజాతి; దీనిని ఉత్తర పర్వత ప్రాంతాలలో వాడకం నిమిత్తం విడుదల చేస్తున్నారు. వెల్లింగ్టన్‌లో ఉద్భవించిన ఎస్. పి. 200అనేజాతి నలుపు,గోధుమ రంగు మచ్చల తెగుళ్ళకు బాగా తట్టుకుంటుంది. దీనిని నీలగిరి, పాల్నీ పర్వత ప్రాంతాలలో వినియోగార్థం విడుదల చేశారు.

పరిశోధనలు

ఎక్స్-రే కిరణాలు, రేడియోధార్మిక ఐసోటోపులవంటి వాటి సహాయంతో అనువంశిక గుణగణాలను మార్పు చేసే విషయమై సంస్థలో పరిశోధన జరుగుతోంది. ఈ పరిశోధనల వల్ల, ప్రయోగాలవల్ల అనేక సత్ఫలితాలు కన్పించాయి. ముల్లులేని ఎస్. పి. 797, 798, ఎస్. పి. 809 వంటి మేలి రకం ఎస్. పి. జాతులను రెండేళ్ల స్వల్ప వ్యవధిలోనే ముళ్లు ఉన్న జాతిగా రూపొందించగలిగారు. సంప్రదాయకమైన పద్ధతులు అవలంబించి ఉన్నట్లయితే ఈ పరిణామం తేవడానికి కనీసం 5, 6 ఏళ్లు పట్టిఉండేది. ఇంతేగాక ఎక్స్-రే కిరణాలు, రేడియో ఐసోటోపుల సహాయంతో, మేలిరకం ఆకులతో కూడిన అదనపు మచ్చల తెగుళ్ళకు తట్టుకొనే రకాల పైర్లను ఉద్భూతం చేశారు.

ఇది ఇలా ఉండగా, ఈ వ్యాధి నిరోధకమైన ఆహారధాన్యాల జాతులు సుపోషకమైనవిగా ఉండేటట్టుగా కూడా చూడడానికి కృషి జరుగుతోంది. ఇందునిమిత్తం ఈ సంస్థలో అధునాతన పద్ధతులలో "తృణధాన్య పరిశోధనాలయాన్ని" స్థాపిస్తున్నారు. దీనికితోడు అనావృష్టి మొదలైన ఈతి బాధలను తట్టుకొనే జాతులనుకూడా సృష్టించడానికి కృషి జరుగుతోంది. కేవలం ఈ కొత్తజాతులను సృష్టించడంతో సంతృప్తి చెందక వాటిని వివిధ కేంద్రాలలో ప్రయోగించి ఏయే వ్యవసాయ పద్ధతుల ప్రకారం పైరు చేస్తే ఎలాంటి ఫలితాలు వచ్చేదీ పరీక్షిస్తున్నారు. ఎస్. పి. గోధుమ జాతులంటే దైతాంగానికి చాలా మక్కువ ఏర్పడింది. దేశంలో గోధుమ పంటను ఇబ్బడిముబ్బడిగా పెంచడానికి వీలుగా, సుపోషకమైన ధాన్యాన్ని పుష్కలంగా ఉత్పత్తిచేసే వివిధానేక వ్యాధి నిరోధకమైన గోధుమ పైర్లను సృష్టించి, దైతాంగానికి, భారత జాతికి సేవచేయడమే భారతీయ వ్యవసాయ పరిశోధనాసంస్థ ధ్యేయం.

భారతీయ రచయితల సమతి సభ

భువనగిరి, డిసెం 13

శ్రీ పి. మల్లారెడ్డి గారి అధ్యక్షతన భారతీయ రచయితల సమితి సభ జరిగినది. భువనగిరి శాఖ ఉపాధ్యక్షులు శ్రీ పి. బాలయ్యగారు తమ ఉపన్యాసములో సమితి కార్య కలాపములను వివరించి సమితి తరఫున రచనల సాగించవలసినదిగా సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

భువనగిరి శాఖ కార్యదర్శి శ్రీ గుండవరపు సత్యనారాయణ గారు తమ ప్రసంగములో శ్రీ శ్రీ కవిత్వమును గురించి విమర్శించారు. వారు విదేశమును ఆహ్వానిస్తూ వ్రాసిన గేయములు ఎలాంటి పరిణామములకు దారితీయగలవో వివరించారు. ఛందోబద్ధముగాని కవిత్వము దీర్ఘకాలమనజాలదన్నారు.

సమితి ఆశయము భారతీయతను పునర్జీవింపచేసి, నైతిక విలువలను సంరక్షించడమన్నారు. ఇటీవల శ్రీ నెహ్రూగారు ప్రసంగిస్తూ మనము ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మన సంస్కృతి విస్మరించినచో భారతీయులమనిపించుకోలేమని అన్న విషయమును శ్రీ జి. సత్యనారాయణగారు గుర్తు చేశారు.

శ్రీ సి. యాదగిరిరావుగారు యీ విధంగా ప్రసంగించారు: "నేటి యువకులను పరిశోధక నవలలు, అశ్లీల రచనలు అమితంగా ఆకర్షిస్తూ ఉన్నాయి. యువకుల మనస్సులు యీ నవలల మూలకంగా కలుషితమైపోవుచున్నవని, వారి పవిత్రనక్షత్ర భారతీయ దృక్పథమునకు అనుకూలముగా మార్చాలి"ని అన్నారు.

శాఖ అధ్యక్షులు శ్రీ ఎ.వి. శాస్త్రి గారు సంస్కృతి పదము గురించి వివరించారు. "మన వేదములు జాతి, మత, వైషమ్యములకు అతీతమైనవి. కవీశ్వరుల ప్రతిభ మన ప్రాచీన సంస్కృతికి అనుగుణంగాఉండాలి" అని అన్నారు.

"కావ్యమనెడి కీర్తి, అర్థము, ప్రయోజనము, వ్యవహారము మరియు నిరంకుశ భావముల యుక్తమయి ఉండాల"ని అన్నారు. "విశ్వశ్రేయం కావ్యమ్". అందుచే మన రచనలు ప్రపంచమందలి ప్రజలెల్లరకు శ్రేయోదాయకంగా ఉండాలని అన్నారు. శ్రీ షేక్ ఉస్మాన్ అలీ గారు ప్రసంగిస్తూ రచనలు ప్రజలకు అర్థమయే భాషలో వ్రాయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

కార్యదర్శి సమితి కార్యకలాపములను విస్తృత పరిచేందుకు చేయాల్సి నొంగవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రములో రాగిపంట

హైదరాబాదు, డిసెం 13

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1959 సెప్టెంబర్ మాసాంతంవరకు సుమారు 4,69,500 ఎకరాలలో రాగి పైరు వేశారు. క్రిందటిసంవత్సరం ఇదేకాలములో 4,90,200 ఎకరాలలోను, గడచిన అయిదు సంవత్సరాలలో సగటున 4,80,500 ఎకరాలలోను ఈ పైరు వేయడమయినది. దీనినిబట్టి ఈయేడు ఈ పంటవేయబడిన భూమి విస్తీర్ణం నిరుటి విస్తీర్ణంకంటె 5 శాతం గడిచిన అయిదు సంవత్సరాల సగటు విస్తీర్ణం కంటె 4 శాతం తక్కువయినట్లు తెలుస్తుంది.

పశ్చిమగోదావరి, హైదరాబాదు, నిజామాబాదు, వరంగల్ జిల్లాలలో ఎక్కువ విస్తీర్ణంలోనూ, మిగతావన్ని జిల్లాలలో తక్కువ విస్తీర్ణంలోనుయీ పైరు వేశారు.

కొన్నికొన్ని ప్రదేశాలలో తప్పితే రాష్ట్రం మొత్తంలో యీపంటచేల పరిస్థితి సాధారణంగాసంతృప్తికరంగా వుంది. చిత్తూరు జిల్లాలో పైరుకి కొంచెం ఎదిగిన తరువాత అనావృష్టివల్ల దెబ్బతగిలినట్లు తెలుస్తున్నది. విత్తనాలు వేయడం నార్పు గోదావరిజిల్లాలో అధికవర్షాలు, వరదల మూలంగా ఆలస్యంగా జరిగితే నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో సకాలంలోనూ, తగినంతగాను వర్షాలు కురవనందున నిలుపుదల చేయవలసివచ్చింది.

నెహ్రూతో అమెరికన్ జర్నలిస్టుల ఇంటర్వ్యూ

న్యూయార్క్, డిసెంబరు 13

ఇండియా ప్రధాని నెహ్రూను ఆయన ఆఫీసులో కొందరు అమెరికన్ పత్రికా విలేఖరులు ఇంటర్‌వ్యూ చేశారు. ఈ ఇంటర్‌వ్యూను డిసెంబరు 20వ తేదీన టెలివిజన్, రేడియో స్టేషన్లద్వారా ప్రసారం చేస్తారు.

న్యూఢిల్లీని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ దర్శించినప్పుడు ఆయనను టెలివిజన్‌లో అమెరికాకంతకూ చూపడానికి సి. బి. ఎస్. వారు ఉపయోగించే స్పెషల్ రిమోట్ యూనిట్‌నే నెహ్రూతో జరిగే ఇంటర్‌వ్యూనుకూడా రికార్డు చేయడానికి ఉపయోగిస్తున్నారు.

ఆసియా, ఆఫ్రికాలలో ఐక్ పర్యటనను గురించి, కమ్యూనిస్టు చైనాతో ఇండియా సంబంధాల గురించి నెహ్రూ యీ ఇంటర్‌వ్యూలో వ్యాఖ్యానించారని తెలుస్తున్నది.

శ్రీ బోయి భీమన్న సన్మాన సభ

సత్తెనపల్లి, డిసెం 13

వీరయార్య వాఙ్మయ సమితివారు ఇటీవల సత్తెనపల్లిలో నవ్య సాహితీ సమితి అధ్యక్షుడు శ్రీ బోయి భీమన్నకు సన్మానము జేసినారు. సన్మాన సభకు ఆంధ్ర నలంద (గుడివాడ) అధ్యక్షులు డా॥ అడుసుమిల్లి నారాయణరావు అధ్యక్షత వహించారు. శ్రీ కాకాని నరసింహారావు స్వాగత పద్యములు చదివారు. "కరుణశ్రీ"సభను ప్రారంభించుతూ లలిత కళలనుగురించి ఉపన్యసించి కావ్యకళోపాసకులైన శ్రీ భీమన్నకు సన్మానము జరుగుటతనకంతో సంతోషదాయకముగా ఉన్నదన్నారు. తదుపరి సమితివారు కవిని చందన తాంబూలములతోను, నూతన వస్త్రములతోను సన్మానించి ఒక అంగుళీయకమును బహూకరించినారు. ఈ వాఙ్మయ సమితివారికి సంవత్సరమునకు ఒక కవికి సన్మానము చేయు సంప్రదాయము కలదు.

సన్మానానంతరము శ్రీభీమన్న నేటి కవితా రీతులనుగూర్చి ప్రసంగించి కృతజ్ఞతను తెలిపి తమ వివిధ కావ్యములనుండి పద్యములు, గేయములు చదివి వినిపించారు. శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ విన్నకోట మాధవరావు ప్రభృతులు కూడా ప్రసంగించారు. ప్రారంభములో ఈ వాఙ్మయ సమితి కార్యదర్శి విద్వాన్ పాడేపూడి వెంకట్రావు స్వాగతము చెప్పారు. శ్రీమతి సాధునమ్మ అతిథి సత్కారములు జరిపిరి. సన్మాన కార్యక్రమానంతరము సంగీత, నృత్య ప్రదర్శనములు జరిగినవి. జి. వి.

బారువరేవు అభివృద్ధికై అభ్యర్థన

ప్రభుత్వం పరిశీలిస్తుందన్న గవర్నర్ వివరణ

బారువ, డిసెం 13

రాష్ట్ర గవర్నరు శ్రీ కె. సి. రెడ్డి సచార్ శ్రీమతి లలితాసచార్ అధికారులతో కలసివెళ్ళి డిసెంబరు 9న బారువను సందర్శించారు. తరువాత ఆయన పెద్దకుర్లి, సంతినూతలపాడు, కొత్తపట్టణం, హరిపురము, కాశీబుగ్గ, హరిపురాలలో అగారు. ఆయా ప్రదేశాలలో గ్రామస్థులు ఆయనను పుష్పమాలాలంకృతులను చేశారు.

గవర్నరు సపత్నీకులై వీరు పరిశ్రమ పాఠశాలను దర్శించారు. పరిశ్రమలు, వాణిజ్య సహాయ డైరెక్టరు వారికి పాఠశాలలో జరిగే నేత, చాపలల్లడము వగైరాపనులను చూపారు. గవర్నరు పోకనారు కేంద్రాన్ని దర్శించినప్పుడు ఉద్యానం వస్తువులప్రదర్శన ఒకటి యేర్పాటు చేయబడింది. అందులోని ప్రత్యేకాంశాలలో 350 కాయలుగల కొబ్బరిగెల ఒకటి. ఆతరువాత పోకకేంద్రమువల్ల రైతులకు ఏమయినా లాభము వున్నదా అని అక్కడికి వచ్చినవారిని గవర్నరు అడిగారు.

బారువ పంచాయతీ బోర్డు అధ్యక్షుడు, సభ్యులు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో గవర్నరుకి స్వాగతము చెప్పారు. అక్కడ ఒక సభ ఏర్పాటు చేయబడింది. కొందరు జిల్లా అధికార్లు, సోంపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జి. పద్మనాభరావు, పంచాయతీ సమితి సభ్యులు కొందరు సభకు వచ్చారు. బారువ పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ సి. వల్లభరావు గవర్నరికి స్వాగతపత్రము సమర్పించారు. బారువరేవును అభివృద్ధిచేయుమనీ, ఒక హరిజన కాలనీనినిర్మించుమనీ, కార్యాలయ భవనము నిర్మాణానికయి వడ్డీ లేకుండా పంచాయతీకి అప్పుయివ్వమనీ, స్థా. ని. డిస్పెన్సరీని ప్రభుత్వ ఆస్పత్రిగా మార్చమనీ, నీటిపారుదల వసతులను అభివృద్ధిపరచమనీ, జాలరులకు సహాయము చేయమనీ వగైరా స్వాగతపత్రములో కోరబడింది. పోకకేంద్రాన్ని, పేదపరిశ్రమ పాఠశాలను నెలకొల్పినందుకు, సమాజాభివృద్ధి కార్యక్రమము అమలు పరుస్తున్నందుకు అధ్యక్షుడు అందులో ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియపరచారు.

రేవు అభివృద్ధి విషయములో ప్రభుత్వ పరిశీలనలోవున్నదని స్వాగత పత్రానికి జవాబుచెబుతూ గవర్నరు అన్నారు. హరిజన కాలనీ విషయములో, రూ. 34,000 పథకము ఇదివరకే మంజూరు అయినదనీ, తమ వాటా విరాళముతో ముందుకు రావలసినది ప్రజలు అనీ అన్నారు. అప్పు విషయములో స్థానిపరిపాలన అధికారులకు దరఖాస్తు పెట్టుమని సలహా యిచ్చారు. స్థా.ని. డిస్పెన్సరీని ప్రభుత్వ ఆస్పత్రిగా మార్చేవిషయములో జిల్లా పరిషత్తు ద్వారా ప్రభుత్వాన్ని అడగమని సలహాయిచ్చారు. జాలరుల అభివృద్ధికి పదయినా చర్యతీసుకొనటము సాధ్యమేమో మత్స్య సంపదశాఖతో సంప్రదించి కనుగొనమన్నారు. పల్లికు లైబ్రరీకి గ్రాంటు విషయములో, పంచాయతీ సమితిని అడగమని సలహా చెప్పారు. నిమ్మట ఆయన గ్రంథాలయానికి పుస్తకాలు కొనటానికి రూ-100 విరాళమిచ్చారు.

అక్కడి వివిధ వ్యక్తులకు, సంస్థల ప్రతినిధులకు దర్శనమిచ్చిన పిదప ఆయన బారువనుండి బయలుదేరి శ్రీకాకుళము వెళ్ళారు.

శ్రీమతి లలితా సచార్ సోంపేటలో ఆరోగ్యవరం మిషన్ ఆస్పత్రిని దర్శించారు. ఇది నేత్రచికిత్సకు ప్రసిద్ధికెక్కిన ఆస్పత్రి.

పరంగల్ జిల్లా పరిషత్తు అధ్యక్షునికి సన్మానము

హన్మకొండ, డిసెం 13

వరంగల్ జిల్లా పరిషత్తుకు ఎన్నికయిన శ్రీ ఇ. వెంకట్రామ నర్సయ్య ఎం. ఎల్. ఏ. గౌరవార్థము ఉర్సూ ప్రాథమిక పాఠశాల వేయిస్తంభముల దేవాలయములో పాఠశాల విద్యా కమిటీ పక్షమున సన్మానసభ శ్రీ జె. వెంకటేశ్వర్‌రావు, (వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి) అధ్యక్షతన జరిగెను. శ్రీ ఎస్. జె. భారతి స్వాగతమిచ్చిరి.

శ్రీ ఇ. ఉపేందర్ గారు -పాఠశాల పరిశుభ్రోపాధ్యాయులు జిల్లా పరిషత్తు అధ్యక్షునికి సన్మానపత్రము సమర్పించిరి.

శ్రీ మనోహర్‌రావు, -ఎం.ఎల్.సి- పాఠశాల ప్రధాని గూర్చి వెంకట్రామనర్సయ్య సేవలను గూర్చి ప్రస్తావించిరి. శ్రీ అల్‌తాఫ్ హుసేన్ ఆలీ ధన్యవాదములు చెప్పిరి. అల్పాహార విందు జరిగెను.

సవరణ

నిన్నటి గోలకొండ పత్రిక పఠాశీర్షిక క్రింద గల రెండవ ఉప శీర్షికలో "శాసనసభకు హక్కు ఉండదని" అని పొరపాటున ప్రచురించబడింది. దానిని "ఉన్నదని" అనిసవరించుక చదువుకొన ప్రార్థన.

తుపాకులు, పిస్తోళ్ళ వేలం అమ్మకము

దిగువ పేర్కొనబడిన తుపాకులు, పిస్తోళ్ళు మరియు ఇతర వస్తువులను హైదరాబాద్‌లోని పేట్లబురుజువద్ద గల సిటీఆర్మ్డ్ రిజర్వు హెడ్ క్వార్టర్సు ఆయుధాగారమునందు 1959 డిసెంబర్ 29 తేదీన ఉ॥ 10-30 నుండి 16-00 మధ్య బహిరంగ వేలముతో అమ్మబడును.

1. ఎమ్. ఎల్. తుపాకులు (ఎస్. బి.)	2517	స్వదేశీ తయారు చేయబడినవి. బాగు చేయుటకు వీలయినవి)
2. 16 బోర్ ఎస్. బి. తుపాకులు	3	(విదేశీ తయారీ, బాగుచేయుటకు వీలయినవి)
3. 16 బోర్ డి. బి. తుపాకులు	5	,, ,,
4. లెదర్ కేసుతో 12 కార్ట్రిడ్జ్‌తో గల 25 బోర్ పిస్టల్	1	మంచి కండిషన్‌లో గలది.
5. బ్రాస్ ముక్కలు ... సుమారు 2 మణుగులు.		
6. లెదర్ పీసెస్.		

ఆయుధముల లైసెన్సుదారులు మాత్రమే వేలంలో పాల్గొనవలెను.

వేలంరోజున పూర్తిపైకము చెల్లించలేనియెడల, పాటమొత్తములో గెలుపొందిన పాటదారు వేలం ప్రదేశమున 25 % డిపాజిట్ చేసి మిగిలిన పైకమును వేలం తేదీ నుండి ఒక మాసములోపు చెల్లించి, ఆయుధములు తీసుకొనిపోవలెను. మిగిలిన మొత్తము మాసములోపల లోపు చెల్లించనట్లయితే అతను చెల్లించిన డిపాజిట్ పైకమును ప్రభుత్వము స్వాధీనపరచుకొని ఆయుధములను తిరిగి వేలంవేయబడును. రెండవ పర్యాయము వేలం వేయుటలో మొదటివేలమున కంటె రెండవవేలమున తక్కువపాటవచ్చేయెడల అట్టి వ్యత్యాసపు నష్టము మొదటి వేలం పాటదారే భరించవలసియుండును.

వేలములోగల ఆయుధములన్నియు లేక కొన్నిగాని లేక ఇతర వస్తువులు గాని ఎక్కువపాటదారుఅయిన కాకపోయినప్పటికి ఏ కారణము చూపక అమ్మకుండావుంచుటకు హైదరాబాద్ పోలీసుకమిషనరు హక్కుగలిగియున్నారు.

(ఎమ్. అబ్దుల్ ఖాన్) ఐ.పి.ఎస్.
డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీసు,
సిటీఆర్మ్డ్ రిజర్వు హెడ్‌క్వార్టర్స్,
హైదరాబాద్.

హైదరాబాద్-(ఆ. ప్ర.)
తే॥ 4-12-1959.

బాధ్యత తగ్గించి & సమయమునకు రవాణా చేయుటకు

తెలంగాణ ప్రాంతమునకు ప్రత్యేకించబడి మరియు బొంబాయి, కర్నాటక రాష్ట్రములలో కూడా సర్వీసు చేయబడును.

సంప్రదించండి:-

దీపక్ ట్రాన్స్‌పోర్ట్ ఏజన్సీ

లారీ సప్లయర్లు & రవాణా కంట్రాక్టర్లు
ఫీల్ ఖానా- హైద్రాబాదు (ఆం. ప్ర)
ఫోన్: 5023.

[Bahar]

నేడే చూడండి!
సినిల్ బి. డిమిల్లీస్ సమర్పించు

ది టెన్ కమాండ్‌మెంట్స్

విస్టావిజన్, టెక్నికలర్.
ప్యారమౌంట్ పిక్చర్:
దీపక్ మహల్- హైద్రాబాద్.
ఫోన్ నెం: 2697.
ప్రతిరోజు 2 ఆటలు: 5-0 మరియు 9-15.
ఆదివారము మరియు సెలవు రోజులలో ఉ॥ 10-30 గం॥
హెచ్చురేట్లలో ఉచితప్రవేశములు చెల్లవు.
(Nima)

పాఠకులకు

మా పత్రికలో వెలువడు ప్రకటనల నిజానిజములకు మేమే బాధ్యులమైనట్లు భావించి కొందరు వ్యక్తులు నిందారోపణ ఉత్తరములను మాకు వ్రాయుచున్నారు; ఇది సరియైన పద్ధతికాదు. ప్రకటనలను ప్రకటనదారులపేరుతోసహా ప్రకటించుచున్నాము. వాటి విషయమై ప్రకటనదారులకు వ్రాయవలయును కాని మాకు వ్రాసిన లాభములేదని గ్రహించగోరుచున్నాము.

మేనేజరు
గోలకొండ పత్రిక.

అమ